# శివుడు అభిషేక ప్రియుడు

శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రి. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవారిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో భక్తుల కోలాహలం నెలకుంది. కోటయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటయ్య తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం శివరాత్రి దర్శనాలకు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ స్తంభించకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ప్రభుత్వం తరపున ఏటా తిరునాళ్ల రోజున పట్టు వస్త్రాలను అందజేస్తారు. సంప్రదాయానికి అనుగుణంగా ఈ ఏడాది స్వామికి ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలను దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమర్పించనున్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టిసీమలో సకల ఏర్పాట్లు చేశారు. .పోలవరం మండలం పట్టిసీమ రేవులో దైవదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు. తాటాకు పందిళ్లకు, మరుగుదొడ్లు, లైటింగ్, బారికేడ్లను ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని, అందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. గూడెం మండలం వీరంపాలెంలోని బాలాత్రిపుర సుందరీదేవి పీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికొచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# గవర్నర్ ప్రసంగం సత్యదూరం

**విజయవాడ, (నినాదం):** ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్పా.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. హామీల అమల్లో విఫలం.. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత... 84 లక్షల మంది

విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురు చూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దం పట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# గతంలో కౌరవ సభ...ఇప్పుడు గౌరవ సభ

ప్రతిపక్ష హోదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024–25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బదులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

సభలో జగన్ తీరు సరికాదు.... ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్ పీచేముడ్ అన్నట్లుగా సోమవారం శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు స్పందిస్తూ.. జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో మూసుకొని కూర్చోవాలంటూ కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్‌కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మీద, ప్రతిపక్ష హోదాపై జగన్ మాట్లాడిన వీడియో క్లిప్స్‌ను ఈ సందర్భంగా గంటా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లనే విజయ సాయి రెడ్డి వెళ్లి పోయారని... ఇంకా ఎంతో మంది పార్టీ వీడడానికి రెడీగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఈనెల 27న జరుగుతోందన్నారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఆయనను అందరూ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో ఎంతో ఉందన్నారు. వైసీపీ హయాంలో విద్యాశాఖ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద పెట్టిన ఘనత జగన్ సర్కార్ దే అంటూ మండిపడ్డారు. విద్యా రంగం అభివృద్ధి కోసం రఘువర్మను గెలిపించాలని కోరారు. కూటమిలో మూడు పార్టీలు సంపూర్ణంగా రఘువర్మకు మద్దతు ఇస్తున్నాయన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటులోనే రఘువర్మను భారీ మెజార్టీతో గెలిపించాలని గంటా శ్రీనివాస్ రావు కోరారు. అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాప్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులును పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ఆయన ప్రసంగించినందుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి వైసీపీ సభ్యులను ఇబ్బంది పెట్టవద్దని సీఎం చంద్రబాబు చెప్పారని.. అయినా వైసీపీ సభ్యుల వ్యవహారశైలి మారలేదని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న సభలో నుంచి వైసీపీ సభ్యులు బయటకు వెళ్లిపోవడంలో తమ తప్పులేకపోయినా గవర్నర్‌కు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెప్పామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆడటంతో పెట్టుబడులు రాక ఏపీ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని వాపోయారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నారని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గత కొంత కాలంగా రాష్ట్రం ఆర్థిక సుస్థిరత కోల్పోయినా సీఎం చంద్రబాబు దారిలో పెడుతున్నారని చెప్పారు. పంచాయితీరాజ్‌లో అవినీతికి తావు లేకుండా ఉద్యోగుల బదిలీలు చేశామని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. గ్రామ సభలు రికార్డు స్థాయిలో పల్లె పండుగ రూపంలో నిర్వహించామని పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 4500 కోట్ల వ్యయంతో 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. ఆరునెలల్లో 4300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 22500 గోకులాలను నిర్మించామని తెలిపారు. 268 మినిగోకులాలను మాత్రమే వైసీపీ ఐదేళ్లలో ఏర్పాటు చేసిందన్నారు. విజన్ 2047కు అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు జలజీవన్ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. వీసీల నియామకాన్ని మెరిటోరియస్ ఓరియంటెడ్‌గా మంత్రి నారా లోకేష్ నియమించారని.. దానికి ఆయనను అభినందిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ఏపీలో అటవీ విస్తీర్ణం 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని దేవాలయాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయి. అక్కడికి అడవిలో కొత్తదారి గుండా భక్తులు వెళ్లారు.<

## నయవంచన
# ఎక్కువ కాలం సాగదు

సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

# పెన్సిల్ మొనపై లయకారుడు

పెన్సిల్ మొనపై మహా శివుడ్ని సాక్షాత్కరింపజేశాడు. తలపై సగం మిగిలిన నెలవంక, మేడలో హారంగా విష సర్పం, చేతిలో త్రిశూలం.. కాలి కింద పులి చర్మం.. ఒంటి కాలుపై శివతాండవం చేస్తున్నట్టు మహాశివుడు నాట్య రూపంలో దర్శనమిస్తున్నాడు. కళ్ళకు కట్టినట్టు శివుడి కళారూపాన్ని సాక్షాత్కరించాడు ఈ మైక్రో ఆర్టిస్ట్. మహాశివుడు నృత్యం, యోగా, ధ్యాన దేవుడిగా పిలువబడుతాడు. పరమశివుడు, ఆదిదేవుడు, సోమశేఖరుడు, రుద్రుడు, గంగాధరుడు, గౌరీపతి.. ఇలా మహాశివుడికి అనేక పేర్లు ఉన్నాయి. శివ పురాణం ప్రకారం మహాశివునికి 64 రూపాలున్నట్టు చెబుతుంటారు. లింగోద్భవ పరమశివుడు, నటరాజేశ్వరుడు వంటి రూపాలు ఉన్నాయి. మహాశివుడికి భైరవ రూపం కూడా ఉంది. మహాశివుడు విభూది ధరిస్తాడు. పులి చర్మం చుట్టుకుంటాడు. విష సర్పం ఆయనకు హారం... సగం నెలవంక తలపై అలంకారం. మహాశివుడు నాట్య రూపంలో దర్శనమిస్తాడు. ఉమ్మడి విశాఖ జిల్లా నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన వెంకటేష్ అనే సూక్ష్మ కళాకారుడు అమెరికాలో ఉంటున్నారు. పెన్సిల్ పై అద్భుతమైన కళాఖండాలు రూపొందిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. సందర్భానుసారం సూక్ష్మ కళారూపాలు చేయడం అతరని హాబీ. తాజాగా 18 మిల్లీ మీటర్ల ఎత్తు, 8 మిల్లీ మీటర్ల వెడల్పుతో ఈ మైక్రో ఆర్ట్ చేశాడు వెంకటేష్. పది గంటల పాటు శ్రమించి అద్భుతమైన కళాఖండాన్ని రూపొందించానని అంటున్నాడు. ఇప్పటికే అనేక దేవతామూర్తుల విగ్రహాలు, కళారూపాలను పెన్సిల్ మొనపై చెక్కి ప్రశంసలు అందుకుని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌తో పాటు అనేక అవార్డులు సొంతం చేసుకున్న వెంకటేష్.. పరమేశ్వరుడుపై ఉన్న భక్తిని ఈ విధంగా చాటుకున్నాడు. చార్ కోల్ పెన్సిల్‌పై చెక్కిన ఈ అద్భుతమైన కళాఖండం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. సమ్మోహనానికి గురిచేస్తోంది.

# గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు

**అమరావతి:** సుప్రీంకోర్టు జడ్జీగా పనిచేసిన వ్యక్తితో అబద్దాలు, అసత్యాలు చెప్పించారు. 19 మంది వీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. వీసీలు తమ రాజీనామాల లేఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ నుండి ఫోన్స్ వచ్చాయని, అందుకే రాజీనామా చేశామని పేర్కొన్నారు. వీసీలు రాజీనామాలపై కమిటీ వేయాలని డిమాండ్ చేశాం.. వేస్తామన్నారు. తర్వాత మాట మార్చారు. 19 మంది వీసీల రాజీనామా లేఖల్ని బయట పెట్టాలి. ఒకేసారి అంతమంది వీసీలు ఎందుకు రాజీనామా చేశారో చెప్పాలి. ప్రభుత్వాలు వస్తుంటాయి.. మారుతుంటాయి. అది వ్యవస్థ.. దాన్ని మార్చితే ఎలా? అన్నారు. ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. సందర్భం, సమయం కానీ అంశాలు సభలో మాట్లాడం సమంజసం కాదు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్నారు. మంత్రి లోకేష్ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. గ్రూప్ 2 మెయిన్స్‌పై లోకేష్ ట్వీట్ చేశారు.. మేం మా అభిప్రాయం చెప్పామని అన్నారు. వాకౌట్ చేయడానికి రెండు కారణాలు.ప్రసంగంలో దశ ,దిశ లేదు. గవర్నర్‌తో విధ్వంసం అనే మాట మాట్లాడిరచొచ్చా? మాట్లాడిన దాంట్లో కూడా అద్భుతాలు ఉన్నాయా అంటే అది లేదు. 2047కి సూపర్ టెండర్ అంట..అంటే సూపర్ సిక్స్ పోయిందా?' అని బొత్స ప్రశ్నించారు.

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు



ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుం టే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వశక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## నోరు విప్పని వంశీ

దీంతో వంశీకి 14 రోజులు రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారు. మరోవైపు సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకున్న పోలీసులు తొలి రోజు.. రెండున్నర గంటలపాటు విచారించినట్లు సమాచారం. కిడ్నాప్ కేసులో పలు ఆధారాలను ఈ సందర్భంగా వంశీ ముందు పోలీసులు ఉంచి.. ఆ క్రమంలో 20కి పైగా ప్రశ్నలు వంశీకి పోలీసులు సంధించినట్టు తెలుస్తోంది. పలు కీలక ప్రశ్నలకు తనకు ఏమీ తెలియదంటూ వంశీ.. వాటిని దాట వేసినట్లు ఓ ప్రచారం సాగుతోంది. అయితే సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఆధారంగా వంశీని పలువురు పోలీస్ ఉన్నతాధికారులు విచారించినట్లు సమాచారం.

## ఎపిలో విపక్ష అంటే..వైఎస్సార్‌సిపియే

### ప్రతిపక్ష నేత ఇవ్వడానికి బాబుకు భయం
### అసెంబ్లీలో అబద్దాలు చెబుతున్న బాబు
### వైకాపా నేత కురసాల కన్నబాబు విమర్శలు

కాకినాడ: ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర వైఎస్సార్‌సీపీదే. వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే తన రంగు బయటపడుతుందని చంద్రబాబు భయపడుతున్నారు. చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ అన్నా.. వైఎస్ జగన్ అన్నా భయమే.' వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. ధన్యవాదాలు తీర్మానంలో సీఎం చంద్రబాబు మాటలు వింటే..ఎవరి డప్పు వాళ్ళు కొట్టుకోవాలి అని సినిమా డైలాగ్ గుర్తుకువస్తుంది. గౌరవ సభలో చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని కన్నబాబు మండిపడ్డారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడారు. సభా మర్యాదలు చూస్తే చిత్రంగా ఉంది. సభా మర్యాదలను మంట కలిపే శ్రీకారం చుట్టుంది చంద్రబాబే. ఎన్టీఆర్‌ను పదవి లోంచి దించే సమయంలో ఆయనకు మైక్ ఇవ్వలేదు. మాజీ గవర్నర్ నరసింహన్ చంద్రబాబును చూసి బిత్తరపోయారు. హరిచందన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు చంద్రబాబు ఏవిధంగా కించపరిచారో అందరికి తెలుసు. వీళ్లా సభలో వైఎస్సార్‌సీపీ గవర్నర్‌కు మర్యాద ఇవ్వలేదు అని అంటున్నారు. నిరసనగా వాకౌట్ చేసి వెళ్లి పోవడం చాలా కాలం నుంచి నడుస్తోంది. చాల పార్టీలు చేస్తున్నాయి. ధన్యవాదాలు తీర్మానంలో చంద్రబాబు మాటలు వింటే..ఎవరి డప్పు వాళ్ళు కొట్టుకోవాలి అని సినిమా డైలాగ్ గుర్తుకువస్తుంది. గౌరవ సభలో చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రజలు ఏమీ అనుకుంటున్నారో తెలుసుకోండి. గ్రూప్–2 అభ్యర్థులైతే..తాము తప్పు చేశామని చెప్పులతో కొట్టుకుంటున్నారు. గత ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లు అప్పు చేసిందని అబద్దాలు చెప్పారు. రూ.7 లక్షల కోట్ల అప్పు అని తేలింది. ఒక అబద్దాన్ని జనంలోకి తీసుకు వెళ్లి దానిని నిజమని నమ్మిస్తారు. ఈ తొమ్మిది నెలల కాలంలో లక్ష కోట్లు కూటమీ ప్రభుత్వం అప్పులు చేసింది.

## ఎపిలోనూ జన కులగణన చేపట్టండి

కలిశారు. జనగణన కుల ప్రాతిపదికన జరగాలని కోరారు. అలాగే డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రధాని మోడీతో సత్సంబంధాలు ఉన్నాయి.. కచ్చితంగా కుల ప్రాతిపదికన జనగణనపైన మోడీతో చర్చించాలని హనుమంతరావు కోరారు. తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డి ఇప్పటికే తెలంగాణలో జనగణన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్‌లను కుల ప్రాతిపదికన జనగణన చేయాలని కోరడానికి కలిశానని తెలిపారు. బీసీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని అడిగానన్నారు. కర్నూలు దగ్గర పెదపాడు గ్రామానికి దామోదర సంజీవయ్య పేరు పెట్టాలి.. ఆ ప్రాంతంలో స్మృతి వనం కట్టాలని వీహెచ్ పేర్కొన్నారు. అందుకోసం పవన్ కళ్యాణ్ కోటి రూపాయల విరాళం ఇచ్చారని తెలిపారు. మరోవైపు.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని వీహెచ్ ఆరోపించారు. నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి.. చనిపోయినప్పుడు కూడా సొంత ఇల్లు లేదని అన్నారు. ఆయనకి న్యాయం జరగాలని వి.హనుమంతరావు కోరారు. రాజకీయలలో డబ్బులు సంపాదించడం ఒక సిస్టం అయ్యింది.. పవన్ చొరవ తీసుకోవాలి, సహకరించాలన్నారు. మరోవైపు.. జనగణనతో పాటు కులగణన కూడా జరగాలి పవన్‌ని కోరుతున్నానన్నారు.

## సిక్కుల ఊచకోత కేసులో
# సజ్జన్‌కు జీవిత ఖైదు

**న్యూఢిల్లీ, (నినాదం):** జీవితఖైదు, ఉరిశిక్షలు విధించే కేసుల్లో ఇటువంటి నివేదికను కోరాల్సిందిగా సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 1984 సిక్కు మారణకాండలో తన భర్త, కుమారుడిని కోల్పోయిన బాధితురాలు తన పిటిషన్‌లో నిందితునికి గరిష్టంగా మరణశిక్ష విధించాలని అభ్యర్థించారు. 1984 అక్టోబర్ 31న ప్రధాని ఇందిరాగాంధీని సిక్కు బాడీగార్డ్స్ హత్య చేసిన మరుసటి రోజు సిక్కులపై ఊచకోత జరిగింది. ఈ మారణకాండలో వేల మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు నిరాశ్రయులయ్యారు. ఈ కేసులో ఆయనకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. అల్లర్ల సమయంలో సరస్వతీ విహార్ ప్రాంతంలో జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హతమార్చారన్న కేసులో ఆయనను ఇటీవల దోషిగా తేల్చిన ప్రత్యేక న్యాయమూర్తి.. తాజాగా శిక్ష ఖరారు చేశారు. సిక్కు అల్లర్లకు సంబంధించిన మరో కేసులో ఇప్పటికే సజ్జన్ తిహాడ్ జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. ఇవేకాక ఆయనపై మరో రెండు కేసులు కోర్టుల్లో పెండిరగులో ఉన్నాయి. 1984లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హత్య అనంతరం చెలరేగిన సిక్కు వ్యతిరేక అల్లర్లలో సజ్జన్ కుమార్ కేవలం భాగస్వామి మాత్రమే కాదని, అతడు ఒక బృందానికి నాయకత్వం వహించినట్లు కోర్టు ప్రాథమికంగా నిర్ధారించింది.

## అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వై.కోటకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. అసెంబ్లీ నుంచి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులను పవన్ ఆదేశించారు.

## భర్త పుణ్యస్నానం కోసం భార్య విన్యాసం

**ప్రయాగ్‌రాజ్:** ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవోపేతంగా కొనసాగుతోన్న కుంభమేళా తుది దశకు చేరుకున్న వేళ..ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది. నేటితో ముగియనున్న ఆధ్యాత్మిక వేడుకకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది తరలి వచ్చి పవిత్రస్నానాలు ఆచరిస్తున్నారు. కన్నుల పండువగా కొనసాగుతోన్న ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరుకాలేకపోయిన తమ వారి కోసం పలువురు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ చేస్తోన్న వినూత్న చర్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. ఇటీవల కొందరు తమ కుటుంబ సభ్యుల ఫొటోలను పవిత్ర సంగమంలో ముంచగా.. మరికొందరు తమవారి పేర్లను చెబుతూ పుణ్యస్నానాలు చేయిస్తున్నారు. తాజాగా ఓ మహిళ చేసిన అసాధారణ చర్యకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. మహా కుంభమేళాకు వెళ్లిన ఓ మహిళ అక్కడి నుంచి తన భర్తకు వీడియో కాల్ చేశారు. ఆ తర్వాత ఫోన్‌ను పలుమార్లు నీటిలో ముంచి తీస్తున్న దృశ్యాలు ఈ వీడియోలో రికార్డయ్యాయి. తద్వారా తన భర్తకు పవిత్ర సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన అనుభవాన్ని మిగిల్చేందుకు ప్రయత్నించిన ఆ మహిళ ఆలోచన పట్ల నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కొందరు ఆమె చర్య వెనుక వున్న తర్కాన్ని ప్రశ్నిస్తుండగా.. ఇంకొందరు ఫోన్ నీటిలోకి జారిపోయి ఉంటే..! అని సరదా కామెంట్లు పెట్టారు. ఇంకొందరైతే ఈ వేడుకకు వెళ్లలేని ఫ్రెండ్స్‌ను ట్యాగ్ చేసి.. ఇదే పద్ధతి ప్రయత్నించాలంటూ సరదాగా సూచిస్తున్నారు.



## చారిత్రక ఘట్టంగా మహాకుంభమేళా

భారతదేశంలో మహోజ్వల ఘట్టం ముగింపు దశకు చేరుకుంది. 144 ఏళ్లకోమారు వచ్చే మహా కుంభమేళా మహాశివరాత్రి పర్వదినంతో ముగియనుంది. ఇప్పటికే 65కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి నట్లు యూపి ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. శివరాత్రి బుధవారం మరిం తమంది చేరితే అసలు లెక్కలు తేలుతాయి. అయితే పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్యను చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ జనాభా భారత జనాభాకు సగంగా ఉండడం విశేషం. దేశవిదేశాల నుంచి కూడా కోట్లాది సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, సిఎ యోగి ఆదిత్యనాథ్, ఎపి మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేవ్ దంపతులు ఇలా ఒక్కరేమిటి ఎందరో విఐపిలు పుణ్యస్నానాలు ఆచరిం చారు. స్వల్ప ఘటనలు మినహా ఓ రకంగా కుంభమేళా అద్భుతంగా సాగిందనే చెప్పాలి. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఒక్కటే కొంత ఆందోళనకు గురిచేసింది. రెండుమూడు చిన్నచిన్న ఘటనలు..అంటే స్వల్ప అగ్నిప్రమాదాల్లాంటివి జరిగాయి. ఇవి మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ఇందుకు యూపి ప్రభుత్వాన్ని అభినందిం చాల్సిందే. దాదాపు రెండేళ్ల ముందునుంచే ఈ మహాఘట్టం కోసం ఏర్పాట్లు మొదలయ్యాయంటే .. ఎంతగా జాగ్రత్తలు తీసు కున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ఇక చివరిదశకు చేరింది. ఇవరాత్రి పర్వదిన స్నానాలతో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేశారు. భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్' గా అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడిరచారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రక టించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.చివరి రోజు అమృత స్నానాల కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధి కారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లక్నో, ప్రతాప్‌గఢ్ వైపు నుంచి వచ్చే యాత్రికుల కోసం ఫాఫామౌ ఘాట్‌ను నియమించారు. రేవాన్, బండా, చిత్రకూట్, మిర్జాపూర్ వైపు నుంచి వచ్చే వారికోసం అరైల్ ఘాట్‌ను రిజర్వ్ చేశారు. కౌశాంబి నుంచి వచ్చే భక్తుల కోసం సంగం ఘాట్‌ను కేటాయించారు. మరోవైపు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు భారీగా మోహరించారు. వాహనాలు సాఫీగా ముందుకు సాగేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే.. 40 పోలీసు బృందాలు మోటార్‌బైక్‌లపై ఆయా మార్గాల్లో మోహరించారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే ఏడు ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధుల్లో ఉండనున్నారు.కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలి వస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 64 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రక టించింది. ఇక చివరి రోజు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 15,000 మంది పారిశుధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరా లను మూడు రోజుల్లో వెల్లడిరచనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా లో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియ నుంది. దాదాపు 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివచ్చారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 63 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమ స్నానం ఆచరిం చారు. శివరిత్రి చివరిరోజుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. మొత్తంగా మహాకుంభ మేళాతో ప్రపంచం దృష్టిని భారత్ ఆకర్శించిందనడంలో సందేహం లేదు.

# శివుడు అభిషేక ప్రియుడు

### జాగరణం శివరాత్రి ప్రత్యేకం

## ఏడాదికి ఒక్కరోజైనా శివార్చన చేస్తే ముక్తి



శ్రీకాళహస్తి :

వ్రత ఉద్యాపన గురించి స్కందపురాణంలో వివరంగా ఉంది. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వ రుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశిరచిన రాత్రి. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరక పోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రి నాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవా రిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవే ద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను చదువు తారు. ఇలా అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేట ప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవత లతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు. అందుకే మనదేశంలో అనే శైవాలయాలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశి రాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడకుండానే వరాలిచ్చే దేవుడుగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవా సంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని ఆర్యోక్తి. అందుకే శివరాత్రి జాగారా లకు ప్రాధాన్యం ఉంది. ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్ధరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవి ర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. మహాశివ రాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణ చతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరం లోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగ లలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రి నాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నా లతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపు కోవడం ఓ విశేషం.

యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూ జను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చిన పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసి నట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహిం చమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూ జకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడిరది. ఎవరైనా ఏ కారణం చేతనైనా ఆలయాలకు వెళ్ళి శివదర్శనం చేసుకోలేకపోతే వారికి ఆ ఊరేగింపును చూసి పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందని అంటారు.

**శివుడు అభిషేక ప్రియుడే గాకుండా.. అలాగే బిల్వదళ ప్రియుడు. శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే భోళాశంక రుడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడంచేత శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. త్రిమూ ర్తులలో మూడోవాడు శివుడు. బ్రహ్మ సృష్టికర్త. విష్ణువు సంర క్షకుడు. మహాశివరాత్రి వ్రతాచరణను గురించి లింగ పురాణం పేర్కొంటోంది.**

## మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైన కాకతీయుల కాలం నాటి శివాలయాలు

పెద్దపల్లి, నినాదం: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో కాకతీయుల కాలం నాటి శివాలయాలు బుధవారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాలను భక్తుల దర్శనం కోసం సిద్ధం చేశారు. మండలంలో నంది మేడారం గ్రామంలో శ్రీ అమరేశ్వర స్వామి, ఖిలా వనపర్తి గ్రామంలో శ్రీ శివాలయం, రచ్చపల్లి గ్రామంలో శ్రీ సాంబమూర్తి ఆలయాలు కాకతీయుల రాజుల పాలనలో నిర్మితమయ్యాయి. ప్రతి ఏటా ఇట్టి ఆలయాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో భక్తుల దర్శనం కోసం ఆలయాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. ఆయా మండపాలలో శివపార్వతుల కళ్యాణం కోసం ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేయించారు. నంది మేడారంలోని శ్రీ అమరేశ్వర ఆలయంలో గర్భగుడిలోని శివుడికి అభిషేకం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మణిశర్మ తెలిపారు. అదేవిధంగా రచ్చప ల్లిలోని శ్రీ సాంబమూర్తి ఆలయంలో శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ తరహాలో భక్తులు కోడిమొక్కుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## కిటకిటలాడుతున్న శ్రీశైలం

### భక్తులు భారీగా తరలి రావడంతో సందడిగా గిరులు

శ్రీశైలం : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబికామల్లి కార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. భక్తులతో శ్రీశైలం కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో ఆలయ పురవీధులు మారుమ్రోగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారికి వాహనసేవలు వైభవంగా సాగుతున్నాయి. శ్రీశైల పుణ్యక్షేత్రం భక్తులతో రద్దీగా మారింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామిదర్శనం చేసుకోవటానికి నల్లమల అట వీప్రాంతం నుంచి భారీగా భక్తులు తరలి రావడంతో శ్రీగిరులు భక్తులతో కోలాహలంగా మారయి. ఆదిదంపతు లైన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు కల్యాణశోభతో ముస్తాబయ్యారు. ఆలయ ప్రాంగణంలోని అలంకారమం డపంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణ లతో విశేషపూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తజనం నడుమ గ్రామోత్సవా నికి తీసుకొచ్చారు. ఉత్సవం ముంగిట మహిళల కోలాటాలు, వేషధారణలు, డోలు విన్యాసాలు, నందికోళ విన్యాసాలు, బుట్టబొమ్మలు వంటి సాంస్కృతిక కళారూ పాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



## దక్షిణ కాశీ శ్రీముఖలింగం

### ఫిబ్రవరి 26 మహాశివరాత్రి సందర్భంగా:

**' కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలో శిఖర దర్శనం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం ' చేసుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తులు నమ్ముతారు. దక్షిణ కాశీగా పిలువబడే శ్రీము ఖలింగం శ్రీకాకుళం జిల్లాలో ఉంది. విశాఖప ట్నానికి సుమారు నూట ఇరవై కిలో మీటర్ల దూరంలో జీవనది వంశధార ఒడ్డున ఉంది.శ్రీ ముఖలింగంలో మహా శివరాత్రికి గొప్ప ఉత్సవం జరుగుతుంది. మహాశివరాత్రి మూడు రోజుల జాతర మహాశివరాత్రి మొదలుకుని నాలుగో రోజు చక్రతీర్ధ స్నానముతో ముగుస్తుంది. కలియుగంలో స్వామి దర్శన భాగ్యం వలన కూడా మోక్షము ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. ఆలయానికి పక్కనే ఆంజనే యస్వామి ఆలయం ఉంది. భక్తులు శ్రీముఖలిం గేశ్వరుని దర్శించుకున్న తరువాత ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ.**

### చెట్టు మొదలే లింగం:

శ్రీ ముఖలింగేశ్వరస్వామి దేవాలయము గల ఈ ఊరు 'పంచపీఠ' స్థలముగా ప్రసిద్ధం. దీనినే ముఖలింగ క్షేత్రమని పిలుస్తారు. ఇక్కడ లింగం రాతితో చెక్కింది కాదు. ఇప్పచెట్టు మొదలను నరికి వేయగా అదే ముఖలింగంగా ప్రసిద్ధి చెందింది. ఆ చెట్టు మొదలుపై ' ముఖం ' కనిపిస్తుంది అని, ఆ చెట్టు మొదలే క్రమంగా లింగంగా మారిందని చెబుతారు. ఇప్పచెట్టును సంస్కృతంలో 'మధుకం' అంటారని అందువల్ల ఈ గుడికి మధుకేశ్వరస్వామి ఆలయంగా పేరొచ్చిందని అని కూడా అంటారు. ఇక్కడ శివలింగం ముఖముతో పుట్టడం వలన ముఖలింగేశ్వరుడు అని, మధు వృక్షములో పుట్టుట వలన మధుకేశ్వరుడు అని, ఇలా నాలుగు యుగములలో నాలుగు నామములతో స్వామి కొలవబడుచున్నారు. కృత యుగములో గోవింద ఈశ్వర స్వామిగా, త్రేతా యుగములో మధుకేశ్వర స్వామిగా, ద్వాపర యుగములో జయంతీశ్వర స్వామిగా, కలియుగములో శ్రీ ముఖలింగేశ్వర స్వామిగా పిలువబడుచున్నారు. ఈ క్షేత్రానికి శ్రీ మహావిష్ణువు పద్మనా భగిరిపై క్షేత్రపాలకులుగా ఉన్నారు. శ్రీముఖలింగేశ్వరంలో మూడు చోట్ల ముక్కోణపు ఆకారంలో మూడు ఆలయాలు ఉన్నాయి. వాటిలో ప్రధాన ఆలయం మధుకేశ్వర ఆలయం. దీనికి అభిముఖంగా కొంత దూరంలో భీమేశ్వర ఆలయం ఉంది. ఈ రెండు ఆలయాలకు కాస్త దూరంగా ఊరి ప్రథమా ర్థంలో అధునాతన వాస్తు పద్ధతిలో అద్భుత సోయగాలు కురిపిస్తూ సోమేశ్వర ఆలయం భక్తులకు ఆహ్వానం పలుకు తున్నట్లుగా ఉంటుంది.

### అద్భుత శిల్ప కళాసంపద:

ఈ మూడు ఆలయాల్లోనూ శిల్ప కళాసంపద చూపరు లకు కనువిందు చేస్తుంది. ఈ ఆలయం కళింగ శిల్పకళా వైభవానికి దర్పణం పడుతుంది. ఆలయ ప్రాంగణంలో శిల్ప సంపద ఏక రాతిపై కనిపించి చూప రులను ఆకట్టుకుంటాయి. అరుణాచలంలో నిర్మాణమై వున్న శిల్ప సంపదను తలపించే విధంగా ఆలయంలో పార్వతీ పరమేశ్వరుని శిల్పాలు కనిపిస్తాయి. ఈ సన్నివేశం అక్కడ అరుణాచలంలోను, శ్రీముఖ లింగంలోను తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడా కనిపిం చవు. శివపార్వతులు ఎరుపు రంగు రాతిపై ఉత్తర ముఖంగా ఉండడం విశేషం. గర్భగుడిలో ఒక చోట కూర్చుని చూస్తే గణపతి, సూర్యనారాయణ, అమ్మవారు, విష్ణుమూర్తి, శివుడు కనిపిస్తారు. అందుకే దీనిని పంచాయతన క్షేత్రమని పురాణాలు తెలియజేస్తు న్నాయి. ఈ ఆలయంలో గర్భాలయంకాక ఎనిమిది వైపుల ఎనిమిది లింగాలున్నాయి. ఇక్కడి అమ్మవారు వరాహిదేవి, సప్త మాతృకలలో ఆమె ఒకరు . మిగిలి వారు బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, ఇంద్రాణి. వీరు పార్వతీదేవి అవతారాలు. ఇక్కడి శిల్పాలలో వరా హావతారం, వామనావతారం, సూర్య విగ్రహం వుండటం విశేషం. భీమేశ్వరాలయం శిథిలావస్థలో ఉంది. ఇక్కడ కుమారస్వామి, దక్షిణామూర్తి నాలుగు ముఖాలతో బ్రహ్మ, గణపతి విగ్రహాలున్నాయి. సోమేశ్వ రాలయానికి గర్భగుడి మాత్రమే ఉంది. ముఖమండపం లేదు. ఎత్తయిన శిఖరంపై బ్రహ్మండమైన రాతితో కప్పు వేశారు. ఇక్కడ ఏడు నాలికల అగ్ని విగ్రహం, వినాయ కుడు, కాశీ అన్నపూర్ణ, నటరాజు, కుమారస్వామి, హరి హరదేవుల విగ్రహాలు ఎంతో అందంగా ఉన్నాయి. కొన్ని శృంగార శిల్పాల్ని కూడా ఇక్కడ చెక్కారు.

### స్థల పురాణం:

ద్వాపర యుగంలో వాసుదేవ మహరుషి వైష్ణవయాగం చేయ సంకల్పించి సర్వదేవతలకు పిలుపునివ్వగా గంధర్వులనే దేవతలు మార్గమధ్య స్థలంలో నగ్నదేహులైన శబరి కన్యలను చూసి కామందులై యజ్ఞంను విస్మరించారు. అందుకు వాసుదేవ మహాఋషి గంధర్వులపై కోపగించి ' మీరు భూమియందు శబరులై పుడుదురుగాక ! ' అని శపించారు. శాప విమోచనం కోరి గంధర్వులు వాసుదేవుని ప్రార్థించారు. అప్పుడు వాసుదేవుడు 'కలియుగంలో పరమేశ్వరుడు వంశధార నదీప్రాంతమున మధు వృక్షం (విప్పచెట్టు)అందు ముఖం దాల్చి ఆవిర్భవించునని, ఆ స్వామి దర్శన భాగ్యం వలన మీకు శాప విముక్తి కలుగునని ' శాపాంతమును తెలి యజేశారు. గంధర్వులు శబరులై గోవిందారణ్యమున జన్మించారు. వీరికి రాజుగా ఉన్న చిత్కసేనుడుకు మొదటి భార్యగా చిత్తి (శబరి), రెండవ భార్యగా చిత్కల (జంగమ)లు ఉండేవారు.

వీరిలో చిత్కల గొప్ప శివ భక్తురాలు. వీళ్ళకు జీవనాధారంగా ఒక విప్ప చెట్టు ఉండేది. విప్ప చెట్టుకు రెండు కొమ్మలు ఉండేవి. ఆ రెండు కొమ్ములను చిత్కసేనుడు తన ఇద్దరు భార్యలకు చెరొక కొమ్మును పంచిపెట్టాడు. పెద్ద భార్యకు ఇచ్చిన కొమ్మకు ఇప్ప పుష్పములు, రెండవ భార్యకు ఇచ్చిన కొమ్మకు తన భక్తి ప్రభావంచే బంగారు పుష్పాలు రాలుతూ ఉండేవి. ఈ పుష్పాలకు ఇద్దరు భార్యలు నిత్యం కలహాలు పడేవారు. ఇది చూసిన రాజుకు కోపం కలిగి ఆ విప్పచెట్టు రెండు రకాలైన పుష్పాలు పూయడం వలన నిత్యము కలహాలు జరుగుచున్నవని విప్ప చెట్టును నరికివే శాడు. అప్పటికి ద్వాపర యుగం అంతం కలియుగం ప్రారంభంలో ఉన్నది. కలియుగంలో వృక్ష మొదలి భాగము ముఖముతో లింగ రూపముగా దాల్చి దర్శనము ఇచ్చెను. తరువాత సదరు ముఖ దర్శనము వలన శబరులకు శాప విముక్తి కలిగి గంధర్వులుగా రూపాలు వచ్చాయి. అనంతరం గంధర్వులు తమలోకమునకు వెళ్లి అక్కడ గల కోటి మంది దేవతలకు వంశధార నది తీరమున గోవింద అరణ్యములో ఉన్న మధు వృక్షము మొదలు భాగము నందు శంకరుడు ముఖముతో పుట్టెనని కోటి మంది దేవతలకు చెప్పగా ఆ దేవతలు భూలోకమునకు వచ్చి స్వామివారి ముఖ దర్శనము చేసి పంచ క్రోష మద్యస్థమునందు ఒకటి తక్కువ కోటి లింగాలను స్థాపించారు. అందుచే ఈ క్షేత్రమును దక్షిణ కాశీగా కూడా పిలువబడుచున్నది. అనంతరం అశ్వనీ దేవతలు వచ్చి స్వామి ముఖ దర్శనం చేసి అష్ట తీర్థ రాజా మహాయోగం నిర్మించారు.


### క్రీ.పూ 8వ శతాబ్దం నాటిది:

ఇక్కడ లభించిన ఆధారాలను బట్టి ఈ గ్రామం ఒకప్పుడు రాజధానికి ఉన్నత దశననుభవించిందని తెలుస్తుంది. ఆయా కాలాలలో ఇక్కడ బౌద్ధ, జైన, హిందూ మతాలు వర్ధిల్లాయనికూడా తేలింది. ఇక్కడ దొరికిన ఏశాసనంలోనూ ఈ పూరిపేరు శ్రీ ముఖలింగం అని పేర్కొనలేదు. నగరం, కళింగనగరం, కళింగదేశ నగరం, కళింగవాని నగరం, నగరపువాడ, త్రికళింగనగరం మొదలైన పేర్లతో ఉంది. ఇక్కడ త్రవ్వ కాలలో వీణాపాణి అయిన సరస్వతి విగ్రహం, జైనమత ప్రవక్త మహావీరుని విగ్రహం లభించాయి. ఇక్కడ అనేక శాసనాలు కూడా దొరికాయి.ఈ ఆలయ నిర్మాణం క్రీ.పూ 8వ శతాబ్దములో చోడ గంగ దేవర త్రికలింగాధి పతి అనంత వర్మచే నిర్మాణం జరిగినది. కాలక్రమం లో పర్లాకిమిడి మహారాజా వారు ఆలయ పునరుద్ధరణ చేస్తూ స్వామివారికి కొంత భూమిని ఇచ్చి ధర్మకర్తలుగా ఉన్నారు.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం
- త్వరలోనే డీఎస్సీ కూడా నిర్వహిస్తాం
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటీన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రవృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.

## వైసిపి పాలనలో సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్

- గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసిపి రచ్చ
- ఐదేళ్లు ఎలాంటి ఇబ్బందులు పడ్డామో చూశాం
- కూటమి ప్రజల కోసం ఏర్పడింది...ప్రజల కోసమే పనిచేస్తుంది
- గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కళ్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు.అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తన తరఫున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కళ్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కళ్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాఫ్ చెప్పాలని పవన్ కళ్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కళ్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, నిన్న సభలో నుంచి వైసీపీ సభ్యులు బయటకు వెళ్లిపోవడంలో తమ తప్పులేకపోయినా గవర్నర్‌కు ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెప్పామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆడటంతో పెట్టుబడులు రాక ఏపీ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని వాపోయారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్నారని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. గత కొంత కాలంగా రాష్ట్రం ఆర్థిక సుస్థిరత కోల్పోయినా సీఎం చంద్రబాబు దారిలో పెడుతున్నారని చెప్పారు. పంచాయితీరాజ్‌లో అవినీతికి తావు లేకుండా ఉద్యోగుల బదిలీలు చేశామని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. గ్రామ సభలు రికార్డు స్థాయిలో పల్లె పండుగ రూపంలో నిర్వహించామని పవన్ కళ్యాణ్ తెలిపారు. రూ. 4500 కోట్ల వ్యయంతో 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. ఆరునెలల్లో 4300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. 22500 గోకులాలను నిర్మించామని తెలిపారు. కుంకి ఏనుగుల కోసం కర్నాటకకు వెళ్తే అక్కడి వారు రూ.125 కోట్లు తమకు లాభం వచ్చిందని అన్నారు. ఇక్కడి ఎర్రచందనం అక్కడ పట్టుకొని ఆ ఆదాయం పొందారు... ఈ విషయం గత అటవీ మంత్రి ఎలా చూస్తారు ఆయనే అటవీ భూమిని ఆక్రమించారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గిరిజన ప్రాంతాల్లో రహదారులు వేశాం... దీంతో ఆయా ప్రాంతాల్లో అంబులెన్స్ కూతలు వినపడ్డాయి. వైసీపీ పాలనలో ఏపీ నలిగిపోతున్న కాలంలో వారి ప్రభుత్వం ఇంకోసారి వస్తే రాష్ట్రం ఏమవుతుంది. గత ప్రభుత్వంలో ఎంత మంది ఇబ్బంది పడ్డారు అంటే 90శాతం మంది చేతులెత్తారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లాం. డిస్ ఇన్వెస్ట్మెంట్‌కు వైసీపీ మద్దతు పలికింది. మేము ఉక్కు ప్రైవేటీకరణపై పునరాలోచించాలని కోరాం. విశాఖ ఉక్కును కాపాడలేమని చెప్పినా ముఖ్యమంత్రి చాలా బలంగా తీసుకువెళ్లారు. గత ప్రభుత్వం స్టీల్ ఎ÷-లాంట్‌ను ముక్కలు చేసి అమ్ముకోవాలని చూసింది. ఇలాంటి స్టీల్ ఎ÷-లాంట్‌ను ముఖ్యమంత్రి నేతృత్వంలో కాపాడాం. వైసీపీని ఐక్యకార్యాచరణ ప్రకటించమంటే ప్రకటించలేదు... ఇప్పుడు మేము నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. సంకీర్ణంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కూటమి అధికారంలోకి రాగానే పోలవరంను కాపాడగలిగాం, రూ.12వేలకు పైగా నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేశాం. అమరావతి నిర్మాణాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తుంది. కేంద్రం ఇచ్చిన మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రి సహా అందరం ఇబ్బందిపడ్డాం. సంకీర్ణ ప్రభుత్వం చాలా చాలెంజ్. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కలిసి ఉంటామంటే మేము ప్రజల కోసం కలిసి ఉంటాం. సంకీర్ణ ప్రభుత్వం కలిసి ఉండేలా 15 సంవత్సారాల పాటు కలిసి ఉంటామని హామీ ఇస్తున్నాం. కూటమి విషయాలు మా కుటుంబ విషయం. ఇంకొక్కసారి మాత్రం గవర్నర్‌కు గౌవరం ఇవ్వని పార్టీని అధికారంలోకి రానివ్వం. ధామాషా ఓటింగ్ ప్రకారం ప్రతిపక్షం కావాలంటే వారు జర్మనీ వెళ్లాలి అక్కడే అవకాశం ఉంది. ప్రతిపక్షం ఉండాల్సిన సమయంలో అధికార పక్షం... ప్రతిపక్షం మేమే. తిరుపతిలో తొక్కిసలాట విషయంలో క్షమాపణలు చెప్పామంటే మనం తప్పుచేయకూడదనే.. ఆరోజు మనం సారీ చెప్పకపోతే వారి బలాన్ని పెంచిన వారము అవుతాము. మనకు విభేదాలు ఉంటాయి... తల్లికి పుట్టిన బిడ్డలకే విభేదాలు ఉంటాయి. కంఠంలో ప్రాణం ఉన్న వరకూ రాష్ట్రం అభివృద్ధి కోసం పనిచేస్తాం. దేశం కోసం ప్రాణాన్ని అయినా ఇస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం

## గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం

- సభ్యత మరచి ప్రవర్తించిన మాజీ సిఎం
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం

**అమరావతి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ):** అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

## కూటమి కరపత్రాన్ని గవర్నర్‌తో చదివించారు

- అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారు
- కనీసం బడ్జెట్ అయినా ప్రజల ఆశలకు అనగుణంగా ఉండాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** శాసనసభ బ్జడెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్దాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్ప.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత? 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు.

# సభలో జగన్ తీరు సరికాదు

- 11 సీట్లు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి
- జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్టణం,ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్ పీచేముడ్ అన్నట్లుగా సోమవారం శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు స్పందిస్తూ.. జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో మూసుకొని కూర్చోవాలంటూ కామెంట్స్ చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్‌కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మీద, ప్రతిపక్ష హోదాపై జగన్ మాట్లాడిన వీడియో క్లిప్స్‌ను ఈ సందర్భంగా గంటా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లనే విజయ సాయి రెడ్డి వెళ్లి పోయారని... ఇంకా ఎంతో మంది పార్టీ వీడడానికి రెడీగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఈనెల 27న జరుగుతోందన్నారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఆయనను అందరూ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో ఎంతో ఉందన్నారు. వైసీపీ హయాంలో విద్యాశాఖ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద పెట్టిన ఘనత జగన్ సర్కార్ దే అంటూ మండిపడ్డారు. విద్యా రంగం అభివృద్ధి కోసం రఘువర్మను గెలిపించాలని కోరారు. కూటమిలో మూడు పార్టీలు సంపూర్ణంగా రఘువర్మకు మద్దతు ఇస్తున్నాయన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటులోనే రఘువర్మను భారీ మెజార్టీతో గెలిపించాలని గంటా శ్రీనివాస్ రావు కోరారు.

## యాగంటిలో శివరాత్రి ఏర్పాట్లు

**కర్నూలు, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** శివరాత్రిని పురస్కరించుకొని యాగంటి క్షేత్రం ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. క్యూలైన్ల వెంట చలువ పందిళ్లు, అవసరమైన చోట శామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాతల సహకారంతో మజ్జిగ పాకెట్లను భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో శానిటైజేషన్ పూర్తి చేసి అవసరమైన చోట టస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ట్యాంకులు, కొళ్ళాయి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.

**ICICI Home Finance** కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059.

**బ్రాంచ్ ఆఫీస్:** 54-20-1బి, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నెం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007, **బ్రాంచ్ ఆఫీస్:** సుప్రియా టవర్స్, 1వ అంతస్తు, డి. నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002., **బ్రాంచ్ ఆఫీస్:** షాప్ నెం. 4, ఎ బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 అడుగుల రోడ్డు కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ 523002., **బ్రాంచ్ ఆఫీస్:** ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి, డాక్టర్ ఎస్. వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ 533001, **బ్రాంచ్ ఆఫీస్:** డి. నెం: 1-1-130, 1వ అంతస్తు, వినాయక్ నగర్, నిజామాబాద్, తెలంగాణ 503003., **బ్రాంచ్ ఆఫీస్:** 2వ అంతస్తులోని పార్ట్ ఎ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (G) | (H) | (I) |
| 1 | కొండూరు సునీల్ (రుణగ్రహీత), కొండూరు అనురాధ (సహ-రుణగ్రహీత 1), వాసా విపైప్స్ సహ-రుణగ్రహీత - 2) లోన్ ఖాతా నం. LHVJW00001423715 | ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ-520015, విజయవాడ 17/1", అజీత్‌సింగ్ నగర్, గంగమ్మ టెంపుల్ సమీపాన, సబ్ డివిజన్ ఆర్ఎస్ నెం. 17/1, కొత్త అస్సెస్మెంట్ నెం. 1073056544, ఆర్.ఎస్.నెం. 17పి, డి.నెం. 42-55-13. | రూ. 54,87,037/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 59,81,220/- / రూ. 5,98,122/- | 28 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 04 ఏప్రిల్, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 3 ఏప్రిల్, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 2 | గోపాలపురపు త్రినాధాచారి (రుణగ్రహీత), గోపాలపురపు కావ్య (సహ-రుణగ్రహీత), లోన్ ఖాతా నం. LHVJW00001567575 & LHVJW00001567581 | గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522303, 824-21 కొల్లిపార, ఎపి, గుంటూరు జిల్లా, కొల్లిపార గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం. 8, అస్సెస్మెంట్ నెం. 1095, ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి డోర్ నంబర్ 824-21, 8-134. | రూ. 25,93,203/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 22,78,800/- / రూ. 2,27,880/- | 28 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 04 ఏప్రిల్, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 3 ఏప్రిల్, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 3 | పోడపాటి వెంకటరావు చౌడ్ (రుణగ్రహీత), పోడపాటి సుజాత (సహ-రుణగ్రహీత), లోన్ ఖాతా నం. NHOGE00001263123 & NHOGE00001263124 | ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ వార్డ్ నంబర్ 35, ఒంగోలు, సర్వే నంబర్ 278/1ఎ, అసెస్‌మెంట్ నంబర్ 1035020539, డోర్ నంబర్ 7-1186. | రూ. 1,31,39,398/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 82,65,581/- / రూ. 8,26,558/- | 11 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 18 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 17 మార్చి, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 4 | పోడపాటి వెంకటరావు చౌడ్ (రుణగ్రహీత), పోడపాటి సుజాత (సహ-రుణగ్రహీత), లోన్ ఖాతా నం. NHOGE00001263125 | ప్రకాశం జిల్లా, ఒంగోలు పట్టణం మరియు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు రోడ్, సర్వే నెం. 116/1ఎ2ఎ, సూర్య కాంప్లెక్స్ మొదటి అంతస్తులో ఉన్న ఆస్తి. | రూ. 27,32,384/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 20,97,900/- / రూ. 2,09,790/- | 11 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 18 మార్చి, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 17 మార్చి, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 5 | గమిడి శివకాంత్ (రుణగ్రహీత), పిల్లా నీలిమా దేవి, (సహ-రుణగ్రహీత -1), గమిడి ఉమా దేవి (సహ-రుణగ్రహీత -2), లోన్ ఖాతా నం. LHKKN00001349706 | రాజమండ్రి-533433, పిఠాపురం, వార్డ్ నెం 3, ఎస్.నెం. 250 1, డి.నెం. 3234. | రూ. 22,99,146/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 27,99,900/- / రూ. 2,79,990/- | 28 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 04 ఏప్రిల్, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 3 ఏప్రిల్, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 6 | ముఘ దత్తు (రుణగ్రహీత), ముఘ వెంకటమ్మ (సహ-రుణగ్రహీత), లోన్ ఖాతా నం. NHADI00001150855 & NHADI00001150858 | ఆదిలాబాద్ జిల్లా, భోక్తాపూర్, వార్డు నెం. 6, బ్లాక్ నెం. 6, ఇంటి నెం. 6-6-24/13 కొత్త ఇంటి నం. 6-10-87. | రూ. 99,23,566/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 2,18,95,20/- / రూ. 21,89,520/- | 28 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 04 ఏప్రిల్, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 3 ఏప్రిల్, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 7 | మొహమ్మద్ సలీం (రుణగ్రహీత), సర్వారా జహామా (సహ-రుణగ్రహీత), లోన్ ఖాతా నం. LHHEC00001504261 | హైదరాబాద్ 500085, హైదరాబాద్, సికింద్రాబాద్, తుకారాంగేట్ నార్త్ లాలాగూడ, "తుకారాంగేట్ నార్త్ లాలాగూడ, సర్వే నెం.848/1, ఫ్లాట్ నెం. 41, పిటిఐఎన్ నెం. 1181012494, ఇంటి నెం. 10-5-667. | రూ. 64,32,469/- (21 ఫిబ్రవరి, 25 నాటికి) | రూ. 87,79,420/- / రూ. 8,77,942/- | 28 మార్చి, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 04 ఏప్రిల్, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 3 ఏప్రిల్, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **మ్యాటెక్స్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://assets.matexauctions.com)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **3 ఏప్రిల్, 25న & 17 మార్చి, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.

కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **3 ఏప్రిల్, 25న & 17 మార్చి, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **3 ఏప్రిల్, 25న & 17 మార్చి, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.

తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారిని 9920807300** పై సంప్రదించగలరు.

ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.

**తేదీ: 26.02.2025**
**ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్,**

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**CIN: U65922MH1999PLC120106**

**IN THE COURT OF THE MVACT CUM II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD**
I.A NO. 3164 OF 2024
IN
I.A NO. 3164 OF 2024
IN
I.A NO. 3164 OF 2024
O.P.NO: 627 OF 2021

**Between:**
ShalkBibeejhan ... Petitioner
**AND**
Shaik Nazeer(died)per Lr's and Others ...Respondents

To,
Shaik Rasool BI W/O. Late Shaik NazeerAged 35 years, Occ: Housewife
R/O.4-149, Vaggampalli, Pamur, Prakasham District.
Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the Injuries sustained by me in a motor vehicle accident which occurred on 13-08-2020 under the limits of P.S.Kanigiri.
The above case is posted to 28-03-2025 at 10-30 AM for your appearance and counter. If you fall to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
**(BY ORDER OF THE COURT)**
K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioners
Office: Flat No.202, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad 36.
Call:9848052455, 9848051707

**IN THE COURT OF THE MVACT CUM II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD**
I.A NO. 3160 OF 2024
IN
I.A NO. 3161 OF 2024
IN
I.A NO. 3162 OF 2024
O.P.NO: 685 OF 2021

**Between:**
Shalk Subhani ... Petitioner
**AND**
Shaik Nazeer(died)per Lr's and Others ...Respondents

To,
Shaik Rasool BI W/O. Late Shaik NazeerAged 35 years, Occ: Housewife
R/O.4-149, Vaggampalli, Pamur, Prakasham District.
Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the Injuries sustained by me in a motor vehicle accident which occurred on 13-08-2020 under the limits of P.S.Kanigiri.
The above case is posted to 28-03-2025 at 10-30 AM for your appearance and counter. If you fall to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
**(BY ORDER OF THE COURT)**
K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioners
Office: Flat No.202, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad 36.
Call:9848052455, 9848051707

**IN THE COURT OF THE MVACT CUM II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD**
I.A NO. 3166 OF 2024
IN
I.A NO. 3167 OF 2024
IN
I.A NO. 3168 OF 2024
O.P.NO: 1114 OF 2021

**Between:**
Shalk Julfin ... Petitioner
**AND**
Shaik Nazeer(died)per Lr's and Others ...Respondents

To,
Shaik Rasool BI W/O. Late Shaik NazeerAged 35 years, Occ: Housewife
R/O.4-149, Vaggampalli, Pamur, Prakasham District.
Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the Injuries sustained by me in a motor vehicle accident which occurred on 13-08-2020 under the limits of P.S.Kanigiri.
The above case is posted to 28-03-2025 at 10-30 AM for your appearance and counter. If you fall to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
**(BY ORDER OF THE COURT)**
K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioners
Office: Flat No.202, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad 36.
Call:9848052455, 9848051707

## మండలిలో వైసీపీ, టీడీపీల మధ్య మాటల యుద్ధం

- గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు - తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

**అమరావతి, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వదురు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కళ్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్స్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనేయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# రంజాన్ నిర్వహణకు ఏర్పాట్లు..

- ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, ఫిబ్రవరి25( నినాదం న్యూస్):** ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూలంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం శైలో బంకర్ తొలగించాలి

- రిలే నిరాహార దీక్షలకు వామపక్షాలు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ మద్దతు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కిష్టాపురం అంబేద్కర్ నగర్ ఆనుకొని ఉన్న శైలో బంకర్‌ను తొలగించాలని గత 16 రోజులుగా జరుగుతున్న దీక్షకు మద్దతుగా మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మద్దతు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరములుగా శైలో బంకర్ వెదజల్లుతున్న కాలుష్యానికి కాలనీ వాసులు అనేక మంది రోగాలతో మరణిస్తున్నారన్నారు. సింగరేణి వారు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా ఆసత్వం ప్రదర్శిస్తున్నారు. కాలనీలో ఇంటికొకరు రోగాలతో అలమటిస్తున్నారని తెలిపారు. తాగునీరు కూడా కలుషితము అవుతున్నది. సింగరేణి వారి నిర్లక్ష్యధోరణిని తో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వెదజల్లుతున్న శైలో బంకర్ వెంటనే తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యానికి ఆదాయాన్ని పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలలో రక్షించడంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలకు శర్మ వ్యాధులు, క్యాన్సర్ శ్వాసకోశ వ్యాధులతో పాటు గా అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. దళిత కాలనీకి 90 మీటర్ల దూరంలోనే బంకర్ ఏర్పాటు చేసి వారి జీవించే హక్కు లేకుండా చేస్తున్నారన్నారు. సింగరేణి నిర్లక్ష్య ధోరణి ఆయన ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులు గా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తక్షణమే ఈ నిర్వహితుల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బి.జె.పి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాల మూలంగా ప్రజల్లో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సీ.పీ.ఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడిక మల్ల యోబు, నాగేశ్వరరావు, ప్రభుదాస్, మదీనా, శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీ అభ్యర్థులే గెలవబోతున్నారని బీసీ అభ్యర్థుల విజయం వంద శాతం ఖాయమైందని, ఇందుకు నిజామాబాద్ లో జరిగిన పట్టభద్రుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఓటములతో తమకు ఎలాంటి నష్టం లేదని వారి ఓటమి వల్ల ప్రభుత్వానికి వచ్చే డొకాయే ఏమీ లేదని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓటమిని చెప్పగానే చెప్పారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక డిఆర్అర్ పంక్షన్ హాల్ బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే, మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చినట్లు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులైన మల్క కొమరయ్య అలాగే ప్రసన్న హరికృష్ణ లను బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని ఆయన అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ నియోజకవర్గం లో 90 శాతం బడుగు, బలహీన వర్గాల వాళ్లు తమ ఓటు తాము వేసుకుంటే ఐదు శాతం కూడా లేని అభ్యర్థులు ఓడిపోవడం ఖాయమన్నారు. నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న మల్కా కొమరయ్య, పట్టభద్రుడా నుండి బరిలో ఉన్న ప్రసన్న హరికృష్ణల గెలుపు ఇప్పటికే కాయమైందని ఇక మెజార్టీ నే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, అసోసియేటడ్ ఎ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- నీటి వనరుల వివరాలను రికార్డుల ప్రకారం పటిష్ఠంగా నమోదు చేయాలి
- ఎల్.ఆర్.ఎస్‌పై సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, ఫిబ్రవరి25(నినాదం న్యూస్):**

మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్, సుడా, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వద్ద అధికంగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను 3 దశలలో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో లేకుండా క్లియర్ గా ఉన్న భూముల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందికి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని కోసం ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని డిప్యూట్ చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు. మన దగ్గర ఉన్న సమయంలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని ఎలా పూర్తి చేయాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో 14 బృందాలు ఏర్పాటు చేయాలని, ప్రతి బృందానికి రోజుకు లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. కు అవసరమైన మేర లాగిన్ లు రెవెన్యూ , నీటిపారుదల శాఖ వారీగా చేయాలని, అవసరమైన సిబ్బంది డిప్యూటేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. లో ఉండవద్దని అన్నారు. పట్టణంలో నాలాల ఆక్రమణ కాకుండా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించాలని, లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్డు, ప్లాట్ల మధ్య రోడ్డు సరిగా ఉండే విధంగా చూడాలని అన్నారు. సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో దరఖాస్తులను ఫాస్ట్ ట్రాక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఆర్.ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి కళావతి




**ఖమ్మం, ఫిబ్రవరి25(నినాదం న్యూస్):** వ్యాధి నిరోధిక టీకాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న పి హెచ్ సి సెంటర్ లో అందరికీ అందించాలని జిల్లా వైద్య అధికారిని కళావతి అన్నారు. మంగళవారం స్థానిక ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా లో పని చేయుచున్న వైద్యధికారులకు, ఫార్మాసిస్టులకు మరియు ఆరోగ్య సిబ్బందికి ఈ విన్, యూ విన్ యాప్ లు అప్ డేట్ పై, సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ ఈ పై ఆప్స్ ఎప్పటికప్పుడు ఫార్మాసిస్ట్, ఏ ఎన్ ఎం లు అప్ డేట్ చేస్తూ వ్యాధి నిరోధక టీకాలు అందించాలని వాటిలో ఏదైనా సమస్య ఉంటే ఎస్ ఎం ఓ ని అడిగి అనుమానలు నివృత్తి చేసుకొని కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. అలాగే అసంక్రమణ వ్యాదులు నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంక్షేమం, లెప్రసీ నివారణ కార్యక్రమం ఇచ్చిన లక్ష్యలను మార్చి నెలాకరు వరకు సాధించాలని ఆమె తెలిపారు. తదనంతరం రాష్ట్ర అధికారిని డాక్టర్ జోష్నా, ఎస్ ఎం ఓ డాక్టర్ మురారీ శిక్షణ కార్యక్రమం అందించారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, (ఎయిడ్స్, లెప్రసీ)డాక్టర్ వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో.. సమస్యలకు భరోసా కరువు



- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలనలో కూడా తెలంగాణ ప్రజలకు అదే అన్యాయం జరుగుతుందని ముఖ్యంగా నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు వారి సమస్యలకు భరోసా లేకుండా పోయిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా మంగళవారం కంఠేశ్వర్ లోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ నిరుద్యోగులను నిండా ముంచిన కెసిఆర్ కి ఏ గతి పట్టిందో రేవంత్ కు అదే గతి పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 4వేలు, విద్య భరోసా గ్యారంటీ, ఆడబిడ్డలకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ 6 వేల కోట్ల పైగా ఉన్న బకాయిలు విడుదల చేసే వరకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టాదని హెచ్చరించారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు అలోచించి ఓటేయ్యాలన్నారు. మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి మోసపోయి గోస పడొద్దని విజ్ఞప్తి చేసారు. నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మెడలు వంచి అమలు చేయించాలంటే మండలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్యకి, అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఫ్ఎల్ఎన్ బాలమేళా..





**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ప్రతి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల మేధస్సు, నైపుణ్యత సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గౌరవించదగ్గ విషయమని వారన్నారు. మంగళవారం మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ స్థాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమం సభాధ్యక్షులు కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శాంతారావు పాల్గొని బాలమేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలమేళా కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకత, నైపుణ్య శక్తిని వెలికి తీయవచ్చని, సాధారణంగా పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థులు నేర్చుకుంటున్న అన్ని అంశాలలో సమాచారం మాత్రమే తెలుసుకుంటున్నారు. నిజానికి తెలుసుకున్న సమాచారాన్ని వారి నిజ జీవితానికి ఉపయోగించిన నాడే సార్థకత వస్తుందని వారన్నారు. అలా తెలుసుకున్న విషయాన్ని అవసరమైన సమయానికి వినియోగించుకోవడానికి కావలసిన నైపుణ్యాలు, నైపుణ్యాలతో కూడిన విద్య భవిష్యత్తు తరాలకు మంచి పునాదినిస్తుందని వారు భావించారు. పాఠశాలలోని విద్యార్థుల్ని విద్యారంగంలో తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. తదనంతరం కాంప్లెక్స్ లోనే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సామర్థ్యాలు తెలుగు గణితం సైన్స్ సబ్జెక్టులలో, విద్యార్థులు ఉపాధ్యాయులు సమిష్టిగా తయారుచేసిన బోధనోపకర సామాగ్రిని ప్రదర్శించడం జరిగింది. విద్యార్థుల పర్ఫామెన్స్‌లో కాంప్లెక్స్‌లో కనబరిచిన పాఠశాలలగా మర్కోడు ఎంపీపీఎస్, ఆశ్రమ, సుద్దరేవు జిపిఎస్, యలక బంధం జిపిఎస్, కర్ణెగూడెం, చంద్రాపురం ఎంపీపీఎస్, జిపిఎస్ జిన్నెలగూడెం, నడిమిగూడెం, దొంగతోగు ఎంపీపీఎస్ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనపరచడంతో బహుమతి అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలగా మొదటి స్థానంలో కర్ణెగూడెం ఎంపీపీఎస్ రెండవ స్థానం లొద్దిగూడెం ఎంపీపీఎస్, మూడవ స్థానం జిపిఎస్ యలక బంధం పాఠశాలలను సెలెక్ట్ చేశారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పనితీరును ఎంఈఓ అధికారి పాఠశాలకు గ్రేడులను ఇస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను, విద్యార్థులకు బహుమతులు అందించారు. తదనంతరం మర్కోడు కాంప్లెక్స్ పరిధిలోని అడవి రామవరం పాఠశాలలో మూడు సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన సత్యనారాయణ, మూడు నెలలు కొనసాగిన చారి ఉపాధ్యాయులు 317 జీవో ప్రకారం బదిలీలో భాగంగా ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో వారిని కూడా ఉపాధ్యాయుల బృందం సన్మానం చేసి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగా రాంబాబు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, మర్కోడు ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మోహన్ బాబు, రాందాస్, ఇస్లావత్ హతిరాం, నరేష్, సురేష్, హరినాథ్, రమేష్, రేణుక, సమ్మక్క, బొజ్జా, రవి, బద్రు, రాజా, చందరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు అందించాలి

**అల్వాల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి ఇల్లు లేని అర్హునికి ఇందిరమ్మ ఇ ల్లు నిర్మించి ఇవ్వాలి. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రె స్ పార్టీ ప్రజాపాలన ఆలోచన, కాబట్టి మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా రు, ఆర్.డి.వో, తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది, హౌసింగ్ కార్పొరే షన్ అధికార్లు,సిట్టింగ్ ఎమ్.యల్.ఏ, మాజీ ఎమ్.యల్.ఏ, లు కార్పొరేట ర్లు అందరు కలసి ఒకే ఇంటిలో నాల్గురుఅన్నాతమ్ముళ్లున్నవా:రికి ఇండ్లు లేని,నీరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పని సరిగా ఇప్పంచాలని అణగా రిన ప్రజల హక్కుల పోరాట కమిటి, గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. లేనిచో ఇల్లులేని ప్రతిపౌరుని మహిళను తట్టిలేపి పెద్దఎత్తున ఉద్యమం చేపడతానని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులుసి. యల్. యాదగిరి తెలిపారు.



## మార్చి 8 నుంచి రామలింగేశ్వర స్వామి..
# కళ్యాణ మహోత్సవం




**ఖమ్మం, ఫిబ్రవరి25(నినాదం న్యూస్):** మార్చి నెల ఎనిమిదో తారీకు నుంచి 11 వ తారీకు వరకు కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత తొమ్మిదవ రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమగునని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ రోజు శివాలయం ప్రాంగణంలో జాతరకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి- పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గొనమాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12 గంటలకు జరుగుతుందని, ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడ దాదాపు 50 వేల మందికి పైగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని, మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు. మార్చి 8 వ తారీకు స్వామివారి గుడికి తోరణాలంకరణ, 9వ తారీకు కళ్యాణం, పదవ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 11 వ తారీకు పూర్ణాహుతి కార్యక్రమం , సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లి బాబు యాదవ్ వెల్లడించారఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల మల్లికార్జున రావు, పూజారి రామలింగేశ్వర శర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు జలగం శ్రీను శీలం పుల్లయ్య బండి లక్ష్మీ నర్సు,బండి ఉపేందర్,గుగులోత్ రవి బొమ్మ గాని పిచ్చయ్య, తురక బిక్షం బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య శివరాత్రి చిన్నబాబు, దొడ్ల వెంకన్న, దరావత్ నాగరాజు, దాసరి గురేష్ అనంతల శ్రీను, చల్ల గోపి చిర్రా అచ్చయ్య కుంచపు కృష్ణ, బొమ్మ గాని శ్రీను చల్ల వీరన్న సూతగాని వీరన్న, వేముల వీరబాబు బత్తుల వీరబాబు బుర్ర రాజాలు, సురభి మంగయ్య, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్ ఉన్నాం ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల మద్దతు కోరిన విపుల్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తరుపున మంగళవారం నిజామాబాద్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అన్నారు. ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులని కలుస్తున్నామని వారి నుండి మంచి స్పందన ఉందని ప్రజాప్రభుత్వానికి వారి మద్దతుతో మళ్ళి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మేజారర్టీ తో గెలిపించాలని విపుల్ గౌడ్ పట్టభద్రులని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రురల్ అధ్యక్షులు తుంపల్లి మహీందర్, ఎడ్ల లక్ష్మణ్, బొమ్మెన రమేష్, మంత మోహన్, రాజు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కొడంగల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణం లోని నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధిని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గా శివప్రసాద్, డిప్యూటీ కలెక్టర్‌గా సెమీనా, డీఈఓగా బిలాల్, ఎంఈఓ గా శ్రీహరి, స్కూల్ ఫౌండర్‌గా శ్రీ హర్షిని, కరెస్పాండెంట్ గా బిందు, ప్రిన్సిపల్‌గా శివశంకర్, వైస్ ప్రిన్సిపల్‌గా బి.అక్షిత లు, ఉపాధ్యాయులుగా వైష్ణవి, మహిన్, అక్షర, జస్వంత్ సాయిశ్రీ , నిక్షిత,సంగీత, షబాస్, హనుమంతు, వెంకటేష్ ,శరత్, హనుమంతు.. విద్యార్థులు పాఠాలు బోధించి ఉపన్యాసాలు ఇచ్చారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ విధులు గురించి ఎన్నో నేర్చుకున్నారని తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయల బృందం పాల్గొన్నారు.

### గణితం అండ్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో

## సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



**నర్సంపేట, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** శ్రీనివాస్ రామానుజన్ రాష్ట్ర స్థాయి గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. హను మకొండ కాకతీయ యూనివ ర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి పి. శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, ఐదవ తరగతి విద్యార్థి ఇ.లక్ష్మీ త్రిపుర రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్ మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థి జీ.సిద్ధార్థ గణితంలో జిల్లా 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి కే.ఆది ముఖేష్ సైన్స్లో జిల్లా 3వ ర్యాంక్ మరియు జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఎ.సంతోష్, ఎమ్.ధరణి ప్రియ, ఎమ్.సింధు, ఎస్ .జస్వంత్ పి.వైశాలి, వి.శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ కరుణాకర్ రెడ్డి మరియు ఎస్.ఆర్.ఎఫ్ కోఆర్డినేటర్ వల్ల వేణు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 25(నినాదం ):** దుగ్గొండి మండల మాజీ జెడ్పిటిసి ఆరే సుదర్శన్ రెడ్డి - రమాదేవి ల కుమారుడు వీర రాఘవ రెడ్డి - హిమా బిందు రెడ్డి వివాహ రిసెప్షన్ గీసుకొండ పిడిఆర్ గార్డెన్స్ లో మంగళవారం జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి లు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, గీసుకొండ మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ ఛైర్మెన్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.

### వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండల మాజీ జెడ్పిటిసి ఆరే సుదర్శన్ రెడ్డి - రమాదేవి కుమారుడు వీర రాఘవ రెడ్డి - హిమా బిందు రెడ్డి ల వివాహ రిసెప్షన్ గీసుకొండ పిడిఆర్ గార్డెన్స్ లో మంగళవారం జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమానికి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, ఆరె జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సాంబయ్య,మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ ఛైర్మెన్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.

### రామప్పకు ప్రత్యేక బస్ సౌకర్యం

**- డిపో మేనేజర్ జ్యోత్స్న**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రామప్పకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపోమేనేజర్ జ్యోత్స్న తెలిపారు. ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30 గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సును అలాగే ములుగు నుండి రామప్పకు మధ్యాహ్నం 14.30 నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అంతేకాకుండా భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సు లను నడుపడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆమె తెలిపారు. ఆర్టీసీ సంస్థ శివరాత్రి సందర్భంగా కల్పించే ఆర్టీసీ బస్‌సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### కష్టపడి కాదు ఇష్టంతో చదువాలి...

**- ఎంఈఓ పాశం సంజీవరెడ్డి**



**మహాముత్తారం, ఫిబ్రవరి 25 (నినాదంన్యూస్):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాజశేఖర్ అనే వ్యక్తి పది వేల రూపాయల విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఇతర వస్తువులకు విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో పాటు గుణాత్మక విద్యను అందించాలన్నారు. ఇష్టపడి చదివితేనే లక్ష్య సాధన సులభమవుతుందని, ఉన్నత విద్యావంతులుగా ఎదిగి గ్రామానికి,పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శిరీష, కుసుమ కృష్ణమోహన్, సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాపు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**-ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



**మంగపేట, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మంగపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ( ఇంచార్జ్ ఎంఈఓ ) పొదెం మేనక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంను పురస్కరించుకుని పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. మరి కొంతమంది విద్యార్థులు విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించారు. మంత్రి హోదా నుండి ఆఫీస్ సబార్డినేట్ వరకు అన్నిరకాల బాధ్యతలను పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా వడ్లకొండ అక్షర, ఎంఈఓ గా తేజస్విని, డీఈవోగా అరవింద్, ఆర్జేడీగా ఎస్కే.సమీర్ రాజా, ఎమ్మెల్యేగా ఎస్కే.రషీద్, మంత్రిగా ఎస్కే.నాజరీన్ కలెక్టర్ గా కే.కావ్య, తహసీల్దార్ గా జి.చరణ్ కుమార్, ఆఫీస్ సబార్డినేటర్లుగా ప్రశాంత్, అబ్దుల్ తదితరులు వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా మల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రఘు, మంగపేట ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు అంజువా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28వ తేదీన విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగ దారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లిరబీలో ఎరువుల కొరత రాకుండా చూడాలి**

రవి సీజన్లో ఎరువుల కొరత రాకుండా సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాం సాయి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్లు దగ్గర, 650 టన్నులు మార్క్‌ఫెడ్ వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా ఆర్థిక సాధికారత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం**

మహిళా ఆర్థిక సాధికారాత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ మహిళా సాధికారత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కుటుంబానికి తద్వారా దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు.ప్రతి. కుటుంబంలో ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పొదుపును పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా

- **కలెక్టర్ దివాకర టీఎస్**
- **జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలు అందజేత**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను జిల్లా సభ్యులకు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని, ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ అభినందించారు. టీఎస్జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్,పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే ప్రజా గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- **ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**వరంగల్ ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు అలుగుబెల్లి నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాడే ప్రజా గొంతుకను గెలిపించుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5 శాతం పిఆర్సీ ఇస్తామంటె 30శాతం సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించేటట్లు చేసిన ఘనత వారిదే అన్నారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ ఫిబ్రవరి 25(నినాదం న్యూస్ ) :** వరంగల్ యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జొన్నల వనిత - రాజేష్ పెళ్లిరోజు సందర్భంగా జొన్నల వనిత - రాజేష్ దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్నల వనిత - రాజేష్, డబ్బేట జితేందర్, కార్తీక్, వంశీ కృష్ణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 25(నినాదం న్యూస్ ):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మరిపెడలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మరిపెడ మండల అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ మాట్లాడుతూ వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ,కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల,ఎన్నికలు ఈనెల 27వ తారీఖున జరగబోతున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజి రెడ్డి ,టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమరయ్య ,టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సర్వోత్తం రెడ్డి ముగ్గురు ఎమ్మెల్సీలను గెలిపించాలని గత నెల రోజులుగా బిజెపి ప్రచారం చేస్తుంది. పార్టీ యంత్రాంగం,పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులు,జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ వ్యవస్థ అందరూ సీరియస్ గా ఇన్వాల్వ్ అయి సమన్వయంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారు. దీన్ని చూసి ఓర్వలేక, తట్టుకోలేక, ఎట్లైనా చేసి ఓడగొట్టాలని కుప్రయత్నంలో భాగమే.. డబ్బులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారు..నాయకులను కించపరిచారు..

**అంటూ చేస్తున్న విష ప్రచారం...**

**మోడీ గారి దూరదృష్టిని చూడండి : పట్టభద్రుల్లారా మోడీ** నాయకత్వంలో 2024- 25 లో నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించాలనే ప్రయత్నం చేస్తున్నారు. 25- 26 బడ్జెట్లో కూడా నడుస్తున్న పరిశ్రమలకు మద్దతివ్వడం,కొత్తగా పరిశ్రమలు పెట్టుకునే వారికి, వ్యాపారం చేసేవారికి,స్టార్ట్ అప్ ల కోసం పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న సందర్భం మీకు తెలుసు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తే..కాంగ్రెస్ పార్టీ కేవలం మాటలు చెప్తుంది. అబద్ధాలాడి కాలం గడుపుతుంది. బిజెపి కమిట్మెంట్తో పనిచేస్తుంది.

**కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది :** టీచర్ల విషయంలో 317 జీవోను, జరిగిన అక్రమాలను సవరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు సవరించలేదు. ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

### విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

**- పిడిఎస్ యు ధర్నా**




**వరంగల్ ఫిబ్రవరి25(నినాదం న్యూస్) :** ఫీజుల పేరిట వసూళ్ళకు పాల్పడుతూ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా "అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్ల కు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని" డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డి.ఐ.ఈ ఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఐఈఓ ఏ.గోపాల్ కు అంజేశారు. ఈసందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శ్రీచైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100 రేట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఒక కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు ,సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు,ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృధ్వి, వీరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

**- మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్**

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కార్గిల్ సెంటర్ లో మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్ వాహనాల తనిఖీ చేస్తుండగా తాళ్లపల్లి నరేష్ తండ్రి నాగేశ్వరరావు ఎల్లంపేట గ్రామ వాస్తవ్యులు,చందా సాయిబాబు తండ్రి సత్యనారాయణ మున్నూరు కాపు ఎల్లంపేట గ్రామస్తులు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన ఎలాంటి కాగితాలు చూపించక పోవడంతో అనుమానస్పదంతో విచారించగా స్పెండర్ ప్లస్ రెండు ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరిగిందని ఒప్పుకున్నారు...వారి వద్ద రెండు స్పెండర్ ప్లస్ వాహనాలను స్వాధీనం చేసుకుని తొర్రూర్ కోర్టుకు హాజరు పరిచి జైలుకు పంపించడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు...

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ

మంగపేట, ఫిబ్రవరి 25( నినాదం న్యూస్ ) : మండల కేంద్రమైన మంగపేటలోని జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మంగళవారం పరిశీలించారు. ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఏఎస్పీ శివం ఉపాధ్యాయ స్థానిక పోలీసు అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పాఠశాల చుట్టూ ప్రహరీ ఉండడంతో పోలింగ్‌కు ఇబ్బందులు ఉండవని ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి ఏఎస్పీ శివం ఉపాధ్యాయకు వివరించారు.

నినాదం
బుధవారం, తెలంగాణ
26 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

## ఆర్థికసాయం



**మహేశ్వరం, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పలు మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ముందుగా కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం మరణించిన మంకీ మైసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన కిష్టమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైసమ్మ, కిష్టమ్మ కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చెరో 5000 రూపాయలు చొప్పున 10000 రూపాయల ఆర్థిక సాయం అందించగా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా రెండు కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మైసమ్మ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల పలు ప్రమాదాల్లో గాయపడిన కూకుంట్ల శ్రీను, బోసు రాఘవేందర్ లను మండల బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అనంతరం వారికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ కేశని మహేష్ చేకూరి మహేష్ క్యామ వెంకటేష్ సిద్దిగారి వెంకటేష్ అంజి శ్రీకాంత్ సురేష్ రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసం



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి25,(నినాదం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు పాలమూరు యూనివర్శిటీ కి చెందిన అధ్యాపకురాలు విస్తృతోపన్యాసం ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా బండి రాజు తెలియజేసారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబ్‌నగర్ నుండి విచ్చేసిన డాక్టర్ స్వప్న భువకర్ తెలుగు సహాయాచార్యులచే జర్నలిజం మౌలికాంశాలు అన్న అంశంపై విస్తృతోపన్యాసం ఇవ్వడంతో పాటు కార్యక్రమం చివరిలో విద్యార్థులకు జర్నలిజం లో క్విజ్ పెట్టి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా ఇచ్చారని తెలుగు విభాగాధిపతి పి శైలజ తెలియజేసారు. అనంతరం ప్రిన్సిపాల్ గారు డా స్వప్న గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శోభన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా అడవి రాజు, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం గుణాకర్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా రాజేశ్ కుమార్, డా వెంకట్ రెడ్డి, డా సంగిశెట్టి శ్రీనివాస్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్ మండల నూతన ఎంపీఓగా రవి



**కొడంగల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండల నూతన ఎంపీఓ గా రవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీఓ గా పనిచేసిన మహేష్ కుమార్ ఇటీవల దుద్యాల మండల ఇంఛార్జి ఎంపిడిఓ గా వెళ్ళారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న రవి బదిలీపై బొంరాస్ పేట్‌కు వచ్చారు.

## బిజెపితోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం



**వైరా, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం బిజెపి వల్లే సాధ్యమవుతుందని బిజెపి నాయకులు ఉదయ్ ప్రతాప్ అన్నారు. 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల సందర్భంగా బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ వైరా లో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి అని సమస్యలపై పోరాటం చేయగల సత్తా ఉన్న నాయకుడని సమస్యలపై పోరాడే సత్తా బిజెపికి మాత్రమే ఉందని కావున దయచేసి దైవ సమానులైన ఉపాధ్యాయులు మీ అమూల్యమైన ఓటును ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటుగా 1 అనే నెంబర్ వేసి సర్వోత్తమ రెడ్డి గెలుపుకు తోడ్పడగలరని ఆయన కోరారు. అనంతరం వైరా లో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి అమూల్యమైన ఓటును అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, మరియు కోసూరి గోపాలకృష్ణ, ఏపూరి శ్రీనివాస్, ఓర్సు శ్రీనివాస్, పల్లె పోగు వెంకటేష్, దోసపాటి కళ్యాణ్, గుప్తా నాగేంద్రబాబు చింతనిప్పు రామారావు , చెరుకూరి కృష్ణారావు వల్లెపు అనిల్ కృష్ణ కాంత్, రంగు రమేష్, కూరగాయల దిలీప్ పాల్గొన్నారు.

## త్వరలో పటాన్చెరులో ఫ్రీ చికెన్ మేళా

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పౌల్ట్రీ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి
- అపోహలు, భయాలు తొలగించేందుకు కృషి
- 27న కంపెనీ ప్రతినిధులతో సమావేశం



**జిన్నారం /పటాన్ చెరు ఫిబ్రవరి 35 (నినాదం న్యూస్):** ప్రజలలో చికెన్ తినడంపై అపోహలు భయాలు తొలగించేందుకు.. పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకు అతి త్వరలో పటాన్ చెరు నియోజకవర్గంలో చికెన్ మేళా ఏర్పాటు చేసి.. ఉచితంగా చికెన్ వంటకాలు, గుడ్లు పంపిణీ చేయనున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చికెన్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. బర్డ్ ఫ్లూ సమస్య మూలంగా నెల రోజులుగా కొనుగోళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి రోజు నష్టాలను ఎదుర్కొంటూ.. జీతాలు చెల్లించలేక.. నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పటాన్ చెరు నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని ప్రజలు ఇటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేసులు నమోదు కాని ప్రాంతంలో.. నిర్భయంగా చికెన్ ఉత్పత్తులు తినవచ్చని అన్నారు. ఈనెల 27వ తేదిన పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి.. నియోజకవర్గం వ్యాప్తంగా చికెన్ ఉత్పత్తులతో చికెన్ మేళా ఏర్పాటు చేసి.. ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు..

# మహిళల ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

- కలెక్టరేట్‌లో 2కె రన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి25(నినాదం న్యూస్):**





2025 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో భాగంగా ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచెందుకు ఆర్బిఐ సూచనల మేరకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ 2కె వాక్ ను నిర్వహించారు. 2కె వాక్ ను జిల్లా అదనపు కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి థీమ్ మహిళా శ్రేయస్సు అని ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపులు నష్ట తగ్గింపుపై దృష్టి సారించాలనేది ముఖ్యఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా సంక్షేమాధికారి, బిసి వెల్ఫేర్‌అధికారి, ఎస్సీ వెల్ఫేర్‌అధికారి, డిఆర్డిఓ, ఎల్డిఎం, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైల్వే అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**అల్వాల్, ఫిబ్రవరి 25( నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఏర్పాటు చేయవలసిన బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు రైల్వే స్థలంలో నుండి ఏర్పాటు చేయవలసిన రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థల గురించి సికింద్రాబాద్ రైల్ నిలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. సికింద్రాబాద్ రైల్ నిలయంలో చీఫ్ ఇంజనీర్ మల్లిఖార్జున్ డి.ఆర్.ఎం లోకేష్ విశ్నోయ్ లను కలిసి పలు అంశాల పై సమీక్షించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.మచ్చ బొల్లారం డివిజన్ జనప్రియ వద్ద ఇదివరకే ఎమ్మెల్యే ప్రతిపాదించిన ఆర్.యు.బి. కై నిధులు మంజూరు చేయాలని, కొత్తబస్తీ లోని నాలా ప్రవాహానికి అడ్డుగా ఉన్న రైల్వే టన్నెల్ ను తొలగించి పెద్ద టన్నెల్ ను ఏర్పాటు చేస్తే ప్రవాహం పెరుగుతందని, అదే విధంగా ఆర్.కే.పురం ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ రద్దీ పెరగడంతో తన చొరవతో అదనపు బ్రిడ్జిల నిర్మాణం కోసం మంజూరైన 245 కోట్ల నిధులతో ఆర్ కే పురం వద్ద అదనపు ఫ్లైఓవర్ పనుల నిర్మాణం త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అధికారులను కోరారు. మౌలాలి జెడ్.ఆర్.టీ.ఐ గ్రౌండ్ సమీపంలోని హనుమాన్ నగర్ హిల్ ఏరియాలో డ్రైనేజ్ వ్యస్థ ఏర్పాటుకు రైల్వే స్థలం ఇవ్వాలని ఎమ్మెల్యే రైల్వే అధికారులను కోరగా సానుకూలంగా స్పందించిన చీఫ్ ఇంజనీర్ , గౌతమ్ నగర్ ఆర్.యు.బి . నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను రైల్వే శాఖకు అందించామని, నిర్మాణ పనులు మొదపెట్టాలని చీఫ్ ఇంజనీర్ డి.ఆర్.ఎం లను ఎమ్మెల్యే మర్రి కోరారు.ఈ కార్యక్రమంలో బి. ఆర్ ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జగదీష్ గౌడ్, డోలీ రమేష్, అనిల్ కిషోర్,మధు సుధన్ రెడ్డి, చిన్న యాదవ్, శోభన్ బాబు, సాయి గౌడ్, ఉష శ్రీ, పవన్, ప్రశాంత్ రెడ్డి, సంతోష్ గుప్త తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



- వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మండల పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు అందరు పోటీల్లో రాణించాలన్నారు. ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడలు నిర్వహించుకోవాలని, క్రీడల వలన శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపొందిస్తుందని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడాకారులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధారా యుగందర్, లైన్స్ క్లబ్ చైర్మన్ అంకత ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కునుసోతు చిట్టిబాబు, మహిళ నాయకురాలు యాట్ల వెంకమ్మ, నల్లపు నాగేంద్ర, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రైతులకు న్యాయం

- వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**వైరా, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** రైతులకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ అన్నారు. ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు కు, కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25 వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు కు కృషి చేయాలి అని మంగళవారం వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కి అఖిల పక్ష రైతు సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గ పరిధిలో జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతుంది అని మిర్చి రైతులకు వైరస్, తెగుళ్లు, నల్లి మూలంగా నష్టం జరిగిందని మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులు పై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుడు పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్, తెగుళ్లు, వాతావరణ మార్పులు మూలం గా సంభవిస్తున్న నష్టం , సరైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని మిర్చి పంట ను ఆహార పంట గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని , ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు కు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి,ఆఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం, గిరి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు గారపాటి అశోక్ , తోట నాగేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం,వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ వైరా మార్కెట్ మాజీ ఛైర్మన్ బానోతు నరసింహారావు, చెరకు మల్లి నాగేశ్వరరావు,పమ్మి అశోక్, వీరయ్య చౌదరి, రైతులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ప్రత్యేక ఏర్పాట్లపై..

## డిప్యూటీ మేయర్ అధ్యక్షతన సమావేశం





**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** రంజాన్ ప్రార్థనలు విజయవంతంగా జరగడానికి కావాల్సిన ఏర్పాట్లపై, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ నియోజకవర్గ మసీదుల పెద్ద మనుషులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్, జలమండలి, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

**ఈ సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు..**

మసీదుల శుభ్రత నిర్వహించాలని, రహదారులకు లైన్ మార్కింగ్ (లిమేన్) నిర్వహించాలని, ఇఫ్తార్ తరువాత వ్యర్థాల తొలగింపునకు సిబ్బందిని నియమించాలన్నారు. వీధి దీపాల నిర్వహణ -ప్రతి వీధిలో పని చేసే వీధి దీపాలను అందుబాటులో ఉంచాలని.. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని.. తాగునీటిని నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. "రంజాన్ మాసం ప్రతి ముస్లిం సోదరులకు పవిత్రమైనది. ఈ నెలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, GHMC సమన్వయంతో అన్ని అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇస్తున్నామన్నారు. మసీదుల వద్ద శుభ్రత, రహదారుల నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, తాగునీటి సరఫరా వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిగణించి నిబద్ధతతో పని చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, మసీదుల పెద్ద మనుషులు రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అంబేద్కర్ సంఘం నియోజకవర్గ..

## నూతన కమిటీ ఎన్నిక



**కొడంగల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ నూతన కమిటీ ని మంగళవారం కొడంగల్ పట్టణంలో నూతనంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా చెవిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బాయికాడి లక్ష్మణ్,, చందు, ప్రధాన కార్యదర్శి- రాములు, కోషాధికారి-సురేష్ బాబు,సలహాదారులు-సోమశేఖర్, దస్తప్ప, దాము, కమ్మరి సాయిలు, అశోక్ లను ఎన్నుకున్నారు.

సీతారామచంద్రస్వామి దేవాలయంలో..

## రాజగోపుర ప్రతిష్ట



**అల్వాల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్లో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా దేవాలయ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. నిత్య హోమము పూర్ణాహుతి శాంతి హోమం ధాన్యాధివాసము కార్యక్రమంలో నిర్వహించారు. గ్రహ పీడలు దుష్టశక్తి నివారణకు అల్వాల్ ప్రాంత ప్రజల క్షేమం కొరకై ప్రత్యేకంగా నృసింహేష్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి రోజున శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి కార్యక్రమాలతో 11 గంటల 26 నిమిషములకు ప్రాణ ప్రతిష్ట ,కుంభ ప్రోక్షణము, తదనంతరం స్వామివారి అనుగ్రహ భాషణము ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు అవ్వాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు అర్చకులు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ పరంధామ, రంగారావు, నాగన్న, తిరుపతిరావు, సీతారామరావు, చలపతిరావు, చంద్ర ప్రకాష్ రావు, గోపికృష్ణ, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పోలీస్ బాధ్యత

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు




**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి25,(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

మస్జిద్‌ల దగ్గర..

## మౌలిక వసతులు కల్పించండి



**కొడంగల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలలో పట్టణంలోని అన్ని మస్జిద్‌లలో తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మస్జిద్‌లలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్,తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి

- ఉపాధ్యాయ సమస్యలపై ప్రశించే గొంతుకనవుతా..
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

జమ్మికుంట ,ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే నాయకుడు కావాలని సమస్యల పట్ల అవగాహన లేని నాయకులను ఎన్నుకుంటే మన భవిష్యత్తు నాశనం అవుతుందని ఫిబ్రవరి 27 వ తారీకు నాడు ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి ఓటు వేయవలసి ఉంటుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో పోటీ చేసే వ్యక్తులు ఈసారి కార్పొరేట్, రియల్ ఎస్టేట్ రంగాల నుండి రావడం బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొని శాసనమండలి పంపించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉందని గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగిన నాకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యల పైన గొంతు విప్పి మాట్లాడేందుకు అవకాశం కల్పించగలరని జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ కుమార్ తెలియజేశారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చి వారిని శాసనమండలి పంపేందుకు సంసిద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి ఓటు వేయాలని బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నిలబడిన తిరుపతి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ టి పి టి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోశయ్య పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పరశురాములు టి పి టి ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు శ్రీ పూల రాజమౌళి దేవానందం సార్వభ్రదస్వామి నేదురు కనకయ్య హరికిషన్ పాల్గొన్నారు.

## రైల్వే కాంపౌండ్ వాల్‌ను ఆనుకొని ఉన్న రోడ్డును బయటకు తీయండి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 17, 20 వార్డులను ఆనుకొని ఉన్న రైల్వే కాంపౌండ్ గోడ పక్కన ఉన్న 12 ఫీట్ల దారిని బయటకు తీయాలని కొత్తపల్లి గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గల 17, 20వ వార్డులలో రైల్వే కాంపౌండ్ గోడను ఆనుకొని 12 ఫీట్ల పంచాయతీకి సంబంధించిన భూమి ఉందని దీనిని కొంతమంది ముందుకు వచ్చి ఇల్లులు కట్టుకోవడం వల్ల అన్యాక్రాంతమైందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం రైల్వే అధికారులు కాంపౌండ్ గోడను కట్టడం వల్ల కొత్తపల్లి గ్రామస్తులకు ఆ ప్రాంతంలో ఉన్న గృహవాసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, భవిష్యత్తులో ఫుట్ పాత్ బ్రిడ్జి కనక వేసినట్లయితే ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నందున పంచాయతీకి సంబంధించిన 12 ఫీట్ల దారిని బయటకి తీయాలని కొత్తపల్లికి చెందిన గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పరిధికి చెందినటువంటి 12 ఫీట్ల దారిని బయటికి తీసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం పాషా, సింగిడి రెడ్డి రంజిత్ రెడ్డి బొంగోని తిరుపతి, రామంచ సాగర్, ఎండి షరీఫ్,దన్యాకుల మనోజ్ రెడ్డి ,క్రాంతి, ఐలయ్య, రమ, అరుణ, స్వరూప తదితరులు కొత్తపల్లి ఆ మనకి చెందిన సుమారు 50 మంది ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి విజయానికై ఇంటింటా ప్రచారం



జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి తో పాటు పలు వార్డులలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేయాలని పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుంటే అభ్యర్థులు దొరకడం లేదని కేవలం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో మాత్రమే బయటి వ్యక్తికి కండువా కప్పి నామమాత్రపు పోటీలో ఉందని, టిఆర్ఎస్ పోటీ చేయడానికి భయపడి పారిపోయిందని ఎద్దేవా చేశారు, ప్రశ్నించే గొంతుక వినిపిచాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలని, మేధావులు వేసే ఓటు అధికార పార్టీకి కనువిప్పు కలిగేలా ఉండాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం లేదని, నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు, పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక బిజెపి బలపరిచిన అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటును 1 వేయమని విజ్ఞప్తి చేశారు, ఈకార్యక్రమంలో రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, జోరుక శ్రీను, గుర్రం పరుశురాములు, అవంచ వెంకటేష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల పట్టభద్రుల ఓట్లు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికే

- బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే
- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్




కరీంనగర్,ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) : ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ డివిజన్ మారుతి నగర్ లో పట్టభద్రులను నేరుగా కలిసి ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారికి వేయాలని ఓటు అభ్యర్థించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి గడిచిన కాలంలో నిరుద్యోగ యువత కోసం 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయాన్ని, రాష్ట్రానికి దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన అంశాన్ని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి విడుదల చేసిన నిరుద్యోగ క్యాలెండర్ ప్రకారం భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపడతామని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన స్పష్టమైన హామీని విశ్వసిస్తున్న అన్ని వర్గాల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డి కి తమ ఓటు వేయబోతున్నారని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నామని, నిన్న కరీంనగర్లో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన కేంద్రంలోని బిజెపి పార్టీని, రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోగా పేపర్ లీకేజీలకు కారణమై విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ పార్టీని, వారు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని విజ్ఞులైన పట్టభద్రులు నమ్మే పరిస్థితి లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ ప్రకటించి ఒక సామాన్య పేదవాని బిడ్డ డిగ్రీ ఇంజనీరింగ్ పూర్తిచేసి నేడు సమాజంలో ఉన్నత స్థానంలో కొనసాగుతుండడం తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదని, వీటన్నిటి పై సంపూర్ణ అవగాహనతో ఉన్న తెలంగాణ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## ఘనంగా పారమిత స్కూల్‌లో క్రీడా వార్షికోత్సవ వేడుకలు




కరీంనగర్, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : స్థానిక జ్యోతినగర్ ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు "స్పోర్ట్స్ స్పార్ట అనే పేరుతో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని పారమిత వరల్డ్ పాఠశాల లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన పాఠశాల డైరెక్టర్ వియుయం.ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి, పాఠశాల క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులచే నిర్వహించ బడిన కవాతు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు తల్లిదండ్రులలో ఉల్లాసాన్ని నింపే ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది..ఈ సందర్భంగా క్రీడాకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను క్రీడలలో గెలుపొందిన వారిని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన , అనూకర్ రావు, రష్మిత, రాకేశ్,ప్రాచీ, వినోద్ రావు, వియుయం. ప్రసాద్, టి.యస్. వి. రమణ, హన్మంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ట, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీచైతన్య కార్పొరేట్ పాఠశాలలు

- నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ బోయిన రాము యాదవ్



జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశాబోయిన రాము యాదవ్ కోరారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ. హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య ఏకశీల పలు కార్పొరేట్ పాఠశాలల్లో 2023-24 విద్య సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పి ఆర్ ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతున్నారని దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మరికొన్ని పాఠశాలలు పెద్ద పెద్ద హెుడిగ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని. ఇవన్నీ జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లితండ్రులను మోసం చేస్తున్నారని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు సరైన గ్రౌండ్ మరియు ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారని ఇది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. వెంటనే విద్యా శాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మండల విద్యా శాఖ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపల్లి రోహిత్ మండల నాయకులు కృష్ణ, సందీప్, వంశీ, రాజు, మణి పాల్గొన్నారు.

## రాచపల్లిలో మెగా టీబీ క్యాంపు



జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో నిక్షయ్ శిబిర్ 100 రోజుల క్యాంపులో లో భాగంగా మెగా టీబీ క్యాంపు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్ణయించిన ప్రకారంక్యాంపు నిర్వహణ లో పాత టీబీ పేషెంట్స్, పేషంట్లతో సన్నితంగా ఉండే కుటుంబ సభ్యులు ,షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు పోషకాహార లోపంతో ఉన్నవాళ్లు ,6. పై సంవత్సరాల పైబడ్డవాళ్ళు పొగ తాగే వారు , మద్యపానం సేవించేవారు మొదలగు వారిని స్క్రీనింగ్ చేసి టిబి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి తెమడ పరీక్షలు నమూనా తీసుకోవడం జరిగింది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో నిక్షయ్ విహాన్ వచ్చి శాంపిళ్లను కలెక్షన్ చేయడం జరిగింది.ఒకవేళ టీబీ నిర్ధారణ అయితే టీబీకి సంబంధించిన మందులు పూర్తిగా ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. వైద్యం తీసుకుంటున్నప్పుడు పోషకాహారం కోసం ప్రతి నెల ట్రీట్మెంట్ పూర్తయ్యే వరకు వారి బ్యాంకు ఖాతాలో 1000 రూపాయలు జమ చేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమం లో సబ్ సెంటర్ ఇల్లంతకుంట జరిగింది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాస్, డాక్టర్ కళ్యాణ్, దేవేందరరెడ్డి టీబీ సూపర్వైజర్, శ్రీనివాస్ సూపర్వైజర్, మానస, స్వప్న ఆశలు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయంతం చేయాలి

- జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్



కరీంనగర్, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా ఆధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యామ్ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వచ్చే నెల మార్చి 18,19 తేదీలలో ఢిల్లీలో జాతీయస్థాయిలో తెలంగాణ భవన్లో జరిగే మహిళా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 20 మంది ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33 శాతం లో 50 శాతంసబ్ కోట కల్పించాలని ప్రధానమైనటువంటి అంశం మీద ఈ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు పెద్ద ఎత్తున జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో కోరారు.మహిళలతో పాటు బీసీ అన్నదమ్ములు బీసీ సంఘాల్లో ఉన్నటువంటి బీసీ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమకారుడు విఠల్,బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తిలత,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూపశ్యాం, ఓయూ జేఏసీ నాయకుడు మహిపాల్ యాదవ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రమా ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కన్వీనర్ ఐల ప్రసన్న, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు


## నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ఇంటింట ప్రచారం

- ప్రతి ఓటు అమూల్యమైనది ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- హుజురాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రణవ్



జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పరకాల శాసనసభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు తో కలిసి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఆయన ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యావంతులు మేధావులు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యరి గా కాంగ్రెస్ బలపరిచిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విద్యావం తుదు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించా లని వారు విద్యావంతులకు సూచించారు. అన్ని నియోజకవర్గాల కన్నా హుజురాబాద్ నియోజకవర్గం లో నరేందర్ రెడ్డి కి అధిక మెజార్టీ అందించాలని ప్రణవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు గడపగడపకు ప్రచారం చేస్తూ పట్టభద్రులను చైతన్య పరుస్తూ ప్రచారం నిర్వహించడంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇంచార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో డా.మొహమ్మద్ ముస్తాక్ అలీకి ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు



కరీంనగర్, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. మొహమ్మద్ ముస్తాక్ అలీకి ఆమ్ ఆద్మీ పార్టీ తమ పూర్తి మద్దతును ప్రకటించింది. ఆప్ రాష్ట్ర కన్వీనర్ మాట్లా డుతూ, తాత్కాలిక ప్రయోజనాల కోసం ఓటును అమ్ముకోవద్దని, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే సమర్థ నాయకుడిని గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.భాజపా, కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించిన ఆయన, ఈ రెండు పార్టీలు గతంలో ఎన్నో వాగ్దానాలు చేసుకున్నా గ్రాడ్యుయేట్ సమస్యలపై ఏ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఉద్యోగావకాశాలు, కేరియర్ అభివృద్ధి వంటి కీలక సమస్యలను ఆ పార్టీలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ బాధలు, అనుభవాలను గుర్తుపెట్టుకుని తమ భవిష్యత్తును బలోపేతం చేసే నిజమైన నాయకుడిని ఎంచుకోవాలని సూచించారు. డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ గ్రాడ్యుయేట్ల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నారు. ఉద్యోగ అవకాశాలు, విద్యార్థుల భవిష్యత్తు, కార్పొరేట్ ప్రభావాన్ని తగ్గించే విధానాలు ఆయన ప్రాధాన్యత ఇస్తున్న అంశాలుగా పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ల భవిష్యత్తును మెరుగుపరిచే శక్తి, సామర్థ్యం డా. ముస్తాక్ అలీగారికి మాత్రమే ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టం చేసింది. కార్యాచరణతో కూడిన నాయకత్వం కావాలంటే అభ్యర్థి నెం. 43 కి ఓటు వేసి మద్దతునివ్వాలని ఆప్ నాయకులు విజ్ఞప్తి చేశారు. డా. ముస్తాక్ అలీనే నిజమైన గ్రాడ్యుయేట్ల ప్రతినిధి అని, ఆయన గెలిస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది.గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ భవిష్యత్తును పరిరక్షించుకునేందుకు, తగిన గౌరవాన్ని పొందేందుకు నెంబర్ 43కి ఓటు వేసి, నిజమైన మార్పును తీసుకు రావాలని కోరారు.

## ఉత్సవ విగ్రహాలు అందజేత




వెల్గటూర్, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్): ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన జే ఎమ్ ఆర్ ట్రస్ట్ అధినేత జిరెడ్డీ అనుష మహేందర్ రెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేటి శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో నూతనంగా నిర్మితమైన ఆంజనేయ స్వామి ఆలయానికి జిరెడ్డి అనుష మహేందర్ రెడ్డి ల పెళ్లి రోజు సందర్భంగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.గ్రామ సేవలో నిత్యం పరితపించే వ్యక్తి జిరెడ్డి మహేందర్ రెడ్డి అని గ్రామస్తులు కొనియాడారు.కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు కొనియాడారు.

## డబ్బులకు లొంగకండి.. నిజాయితీగా ఓటు వేయండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ సమావేశంలో 'ప్రతి పట్టభద్రుడిని కలవలేకపోయాను, నన్ను గుర్తించి ఇతర పార్టీల పైసలకు లొంగకుండా, నాకు ఓటేసి గెలిపించండని బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. కరీంనగర్లో ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తనకు నిరుద్యోగులు, ఉద్యోగులు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశం లో విఠల్, మహేందర్ యాదవ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వర దర్శనం... ముక్తికి మార్గం



- ఒకే పానపట్టంపై జోడు శివలింగాలు
- త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ది
- ఇక్కడే మూడు నదుల కలయిక
- దక్షణ కాశీగా కాళేశ్వరం
- భక్తులకు కొంగు బంగారం

**.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం న్యూస్):** కాశీనాం మరణాః ముక్తి, కాళేశ్వరనాః దర్శనాం ముక్తి,.. కాశీలో ముక్తి ప్రసాదించినట్లు కాళేశ్వరం దర్శనం చేసుకున్నట్లయితే ఆ ముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం పొందే ఏకైక ఆలయం కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం. తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి 51 కిలో మీటర్ల దూరంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం వెలసి ఉంది. కాశీదర్శనం చేసుకోక పోయినా కాళేశ్వరం దర్శనం చేసుకున్నట్లయితే భక్తులకు ముక్తి లభిస్తుందనేది భక్తుల అపార నమ్మకం. అందుకే మహా శివరాత్రి పర్వదినంతో పాటు ఇతర సందర్భాల్లో భక్తులు కాళేశ్వరం దర్శనానికి తాపత్రాయ పడుతారు.

### .త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా....

పరమేశ్వరుడి దివ్య క్షేత్రాలుగా బావించే త్రిలింగ క్షేత్రాల్లో కాళేశ్వర క్షేత్రం ఒకటిగా పేరుగాంచింది. ఈ క్షేత్రాల్లో ఏ ఒక్కటి దర్శించుకున్న పాపాలు తొలగిపోయి, పరమేశ్వరుడి కృపకి పాత్రులవుతారని భక్తుల విశ్వాసం. పరమ పవిత్రమైన శైవ క్షేత్రాలు త్రిలింగ క్షేత్రాలుగా పిలుచుకునే శ్రీశైల క్షేత్రం, కాళేశ్వర క్షేత్రం, ద్రాక్షారామ క్షేత్రాలు ఉన్నాయి. ఈ మూడు క్షేత్రాలను కలిపి త్రిలింగ క్షేత్రాలు అంటారు. త్రిలింగమే క్రమేణా తెలుగుగా మారిందని, అలాగే ఈ క్షేత్రాల మధ్య ఉన్న ప్రాంతాన్ని త్రిలింగ ప్రాంతమని కాలక్రమేణా అదే తెలంగాణగా మారినట్లు పెద్దలు చెబుతారు.

### .ఒకే పానపట్టంపై రెండు శివ లింగాలు

సాధారణంగా శైవ క్షేత్రంలోని ఏ గర్భగుడిలోనైనా ఒక్కటే శివ లింగం ఉంటుంది. కానీ కాళేశ్వర ఆలయంలో ఒకే పానపట్టంపై రెండు శివలింగాలు గర్భగుడిలో పూజలందుకుంటాయి. అందులో ఒకటేమో ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటేమో కాళేశ్వరునిది (యముడు). ఇటువంటి ప్రత్యేకత కలిగిన ఆలయం ఇండియాలో ఎక్కడా కనిపించదని మేధావులు చెబుతుంటారు. గర్భగుడిలో రెండు శివలింగాలు ఉండటం ఈ దేవాలయ ప్రత్యేకత. ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులందరికీ ముక్తేశ్వరస్వామి ముక్తిని ఇస్తుండడంతో యముడికి పనిలేకుండా పోయిందట. అప్పుడు యమధర్మరాజు స్వామిని వేడుకోగా, యమున్ని కూడా తన పక్కనే లింగాకారంలో నిల్చోమన్నాడట. ముక్తేశ్వరున్ని చూచి యమున్ని దర్శించకుండా వెళితే మోక్షప్రాప్తి దొరకదని వాళ్ళని నరకానికి తీసుకుపోవచ్చని శివుడు చెప్పాడట. అందుకే భక్తులు స్వామిని దర్శించుకొని, కాళేశ్వర స్వామిని కూడా దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

### .నదీ తీరంలో ఆలయాలు

కాళేశ్వర క్షేత్రంలోని గోదావరినదీ పరీవాహక ప్రాంతంలో అనేక దేవాలయాలు వెలిశాయి. దీంతో పాటు పూర్వం అది ముక్తీశ్వరస్వామి ఆలయం పరిసరాలలో నేటికీ విభూతి ఉండలు లభిస్తుండటం ఇక్కడ ప్రత్యేకతగా పేర్కొంటున్నారు. భారతదేశంలోనే అరుదుగా ఉండే సూర్య దేవాలయాలలో ఒకటి కాళేశ్వరంలో ఉండటం గమనార్హం. అలాగే కాశ్మీరులో బాల సరస్వతి ఉండగా, తెలంగాణలోని బాసరలో జ్ఞాన సరస్వతి కాగా కాళేశ్వరంలో ప్రాఢ సరస్వతి దేవాలయం ఉండడం ప్రత్యేకతను సంతరించుకున్నది. సువికాల మైదానంతో పాటు పచ్చని చెట్ల ప్రాంగణంతో పాటు భక్తులకు సకల సదుపాయాలు కల్పించడంలో కాళేశ్వరం దేవస్థానం అభివృద్ధికి తెలంగాణ సర్కారు కోట్ల రూపాయలను ప్రత్యేకంగా కేటాయించింది.

### .ఇక్కడే మూడు నదుల కలయిక

ప్రసిద్ధి గాంచిన కాళేశ్వర క్షేత్రంలో ఎక్కడా లేని విధంగా మూడు నదులు కలయిక ఇక్కడే జరుగుతుంది. కాళేశ్వరంలో గోదావరి నది, మహారాష్ట్ర నుంచి ప్రాణహిత, అంతర్వాహినిగా పేరున్న సరస్వతి ఈ మూడు నదులు ఇక్కడ కలుస్తున్నందున త్రివేణి సంగమంగా పేరుంది. మూడు నదుల కలయిక అనేది దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేకపోవడం విశేషం. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే పుణ్యం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### .మూడు పుష్కరాల ప్రత్యేకత

సాధారణంగా ఎక్కడైనా ఒక నదికి పన్నెండు ఏండ్లకోసారి పుష్కరాలు వస్తుంటాయి. కానీ కాళేశ్వర క్షేత్రానికి మాత్రం మూడు సార్లు పుష్కరాలు వస్తాయి. త్రివేణి సంగమంగా పేరుగాంచిన ఇక్కడ మూడు నదులకు పుష్కరాలు రావడం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పచ్చు. గోదావరినది, ప్రాణహిత, సరస్వతీ పుష్కరాలు వస్తుంటాయి, ఈ క్రమంలో మూడు పుష్కరాల నిర్వహనను ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది ఇప్పటికే గోదావరి, ప్రాణహిత పుష్కరాలు జరిగిపోగా ప్రస్తుతం వచ్చే మే మాసంలో సరస్వతీ పుష్కరాలు రానున్నాయి. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు దాటి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్రాలు, జిల్లాలు దాటి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా మహా శివరాత్రి సందర్భంగా కాళేశ్వరంను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు.





## మార్కెట్

### అదానీ కంపెనీ పేరు మారింది.. కొత్త పేరు ఏంటో తెలుసా..?



గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌లో అనేక కంపెనీలు ఉన్నాయి. అందులో ఒక కంపెనీ పేరును తాజాగా మార్చేశారు. ఇప్పటివరకు అదానీ విల్మార్ లిమిటెడ్‌గా ఉన్న కంపెనీ పేరును కాస్తా అదానీ అగ్రి బిజినెస్ లిమిటెడ్ కంపెనీగా మార్చారు. అయితే ఈ కంపెనీ పేరు మార్పుకు సంబంధించి.. షేర్ హోల్డర్ల అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే మార్చినట్లు అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. అయితే అదానీ విల్మార్ పేరు మార్చడం వెనుక ఒక బలమైన కారణం ఉందని ఆ కంపెనీ వెల్లడించింది. భారత దిగ్గజ పారిశ్రామిక వేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీకి సంబంధించిన కంపెనీ పేరు మారింది. అదానీ గ్రూప్‌లోని ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గ్రూప్-ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీ అయిన అదానీ విల్మార్ పేరును.. ఆ సంస్థ మార్చేసింది. అయితే కంపెనీ పేరు మార్చేందుకు అదానీ గ్రూప్ కంపెనీలోని వాటాదారుల నుంచి అనుమతులు తీసుకున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. అదానీ విల్మార్‌గా ఉన్న పేరును అదానీ అగ్రి బిజినెస్ లిమిటెడ్‌గా మార్చినట్లు ఆ కంపెనీ వెల్లడించింది. అయితే కంపెనీ పేరు మార్చి.. రీ బ్రాండింగ్ చేయడం వెనక ఉన్న లక్ష్యం.. ఆ కంపెనీ గుర్తింపును, దాని ప్రధాన వ్యాపార కార్యకలాపాలు, వ్యవసాయ-వ్యాపార పరిశ్రమలో భవిష్యత్తును వృద్ధి అవకాశాలతో అనుసంధానించడమేనని అదానీ గ్రూప్ తెలిపింది. అదానీ విల్మార్ కంపెనీ పేరును అదానీ అగ్రి బిజినెస్ లిమిటెడ్‌గా మార్చడం ద్వారా ఆ కంపెనీ వ్యవసాయం, ఆహార రంగంలో పనిచేస్తుందని తెలియజేయడం కోసమేనని పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ పేరును మార్చడమే కాకుండా.. తన వ్యాపారాన్ని కూడా మరింత విస్తరించాలని ప్రణాళికలు ప్రారంభించినట్లు ఈ అదానీ అగ్రి బిజినెస్ లిమిటెడ్ కంపెనీ వెల్లడించింది. ఈ అదానీ అగ్రి బిజినెస్ లిమిటెడ్ కంపెనీ.. రానున్న రోజుల్లో ప్రతీ ఇంటి వంటగదిలో ఉపయోగించే ఆహార పదార్థాలను తయారు చేయడంపై దృష్టి సారిస్తుందని సదరు కంపెనీ వర్గాలు తెలిపాయి.

## రష్యా నుంచి భారత్‌కు
# చవకగా ముడి చమురు

### ఉక్రెయిన్‌తో యుద్ధానికి 3 ఏళ్లు



రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా.. భారత్‌కు రష్యా నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్ దిగుమతి అవుతోంది. యుద్ధానికి ముందు రష్యా నుంచి చాలా తక్కువ పరిణామంలో ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంది. కానీ.. రష్యాపై ఆంక్షలు విధించడంతో ఆ దేశం.. అంతర్జాతీయ మార్కెట్లతో పోల్చితే చాలా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసింది. దీంతో భారత్‌కు బాగా కలిసి వచ్చింది. ఈ నేపథ్యంలోనే గత ఒక్క ఏడాదిలోనే 49 బిలియన్ యూరోల క్రూడాయిల్‌ను రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయింది. ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన సైనిక చర్య కారణంగా పశ్చిమ దేశాలు రష్యా వాణిజ్యంపై ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ భారత్ మాత్రం రష్యా నుంచి దిగుమతులు చేసుకుంది. ఈ క్రమంలోనే భారత్ దిగుమతి చేసుకునే క్రూడాయిల్‌ను.. తక్కువ ధరకు రష్యా నుంచి కొనుగోలు చేసింది. దీంతో గతేడాది రష్యా నుంచి 49 బిలియన్ యూరోల ముడి చమురును రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కంటే ముందు మొత్తం భారత్ ముడి చమురు దిగుమతుల్లో రష్యా నుంచి కేవలం 1 శాతం మాత్రమే కొనుగోలు చేసేది. కానీ యుద్ధం ప్రారంభం అయిన తర్వాత ఆ ఒక శాతం కాస్తా.. 40 శాతానికి పెరిగింది. అయితే పశ్చిమ దేశాల ఆంక్షల కారణంగా ముడి చమురు ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో.. రష్యా భారీగా డిస్కౌంట్‌తో భారత్ సహా పలు దేశాలకు క్రూడాయిల్‌ను ఎగుమతి చేసింది. దీంతో అటు రష్యాతోపాటు ఆ దేశాల కూడా లాభపడ్డాయి. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నందుకు ప్రతీకారంగా పశ్చిమ దేశాలు రష్యా ఆర్థిక వనరులపై దెబ్బకొట్టాలని చూశాయి. ఈ క్రమంలోనే రష్యాపై అనేక ఆంక్షలు విధించాయి. అందులో ముడి చమురు ఎగుమతి కూడా ఉండగా.. అది భారత్‌కు కలిసివచ్చింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉన్న భారత్.. ఉక్రెయిన్‌తో యుద్ధం సమయంలో రష్యా నుంచి చమురును తక్కువ ధరకే కొనుగోలు చేసి లాభపడింది. గత ఏడాది కాలంలో భారత్.. రష్యా నుంచి 49 బిలియన్ యూరోల విలువైన ముడి చమురును కొనుగోలు చేసినట్లు గ్లోబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. పశ్చిమ దేశాల ఆంక్షలు, కొన్ని యూరోపియన్ దేశాలు ముడి చమురు కొనుగోలు చేయకపోవడంతో.. అంతర్జాతీయ బెంచ్‌మార్క్‌లతో పోలిస్తే భారీ తగ్గింపుతో రష్య ముడి చమురును ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. అప్పటివరకు భారత్ తన మొత్తం దిగుమతుల్లో రష్యా ముడి చమురు ఒక శాతం ఉండగా.. ఆ తర్వాత అది 40 శాతానికి పెరిగింది. ఇక యుద్ధం ప్రారంభమైన మూడో సంవత్సరంలో కొత్త మార్కెట్లపై రష్యా మరింత పట్టు సాధించిందని ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ రీసెర్చ్ సెంటర్ తన నివేదికలో వెల్లడించింది. రష్యా నుంచి చైనా, భారత్, టర్కీ భారీగా క్రూడాయిల్ దిగుమతి చేసుకున్నట్లు తెలిపింది. 2024లో చైనా 78 బిలియన్ యూరోలు.. భారత్ 49 బిలియన్ యూరోలు, టర్కీ 34 బిలియన్ యూరోల ముడి చమురును రష్యా నుంచి కొనుగోలు చేసినట్లు పేర్కొంది. దీంతో రష్యా మొత్తం ఆదాయంలో ఈ 3 దేశాల దిగుమతుల నుంచే 74 శాతం వాటా వచ్చినట్లు తెలిపింది. ఇక భారత్ దిగుమతి చేసుకునే విలువ ఏడాదితో పోలిస్తే 8 శాతం పెరిగిందని వెల్లడించింది. ఇక 2024లో రష్యా మొత్తం శిలాజ ఇంధనాల ద్వారా వచ్చే ఆదాయం 242 బిలియన్ యూరోలకు చేరుకుందని ఆ నివేదిక తెలిపింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి చూస్తే అది 847 బిలియన్ యూరోలకు పెరిగినట్లు చెప్పింది. భారత్‌లోని కొన్ని రిఫైనరీ ఆయిల్ సంస్థలు రష్యన్ ముడి చమురును శుద్ధి చేసి వాటిని పెట్రోల్, డీజిల్‌గా మార్చి.. యూరప్, ఇతర జీ-7 దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. అయితే రష్యా కూడా ఇటీవలి కాలంలో తమ ముడి చమురుకు బాగా డిమాండ్ ఏర్పడటంతో డిస్కౌంట్‌ను తగ్గించింది. అయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లతో పోల్చితే రష్యా ముడి చమురు చవకగానే లభిస్తోంది.

## ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ,
# టాటా ప్లే విలీనం

### డీటీహెచ్‌కు ఆదరణ తగ్గుతున్న వేళ డీల్




మన దేశంలో డీటీహెచ్ సంస్థలైన ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ, టాటా ప్లేలు విలీనం అయ్యేందుకు సిద్ధం అయ్యాయి. ఈ డీల్‌ను త్వరలోనే ముగించి రెండు సంస్థలు ఒక్కటయ్యేందుకు చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రోజురోజుకూ డీటీహెచ్‌కు ఆదరణ తగ్గి.. లైవ్ స్ట్రీమింగ్ పెరుగుతున్న వేళ.. ఈ రెండు సంస్థలు విలీనం కావాలని నిర్ణయించుకోవడం గమనార్హం. విలీనం తర్వాత ఏర్పడే కంపెనీలో ఎయిర్‌టెల్‌దే అధిక వాటా ఉంటుందని సమాచారం.

### త్వరలోనే ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ, టాటా ప్లే విలీనం...

దేశంలోని వివిధ రంగాల్లో పలు కీలక సంస్థలు ఇటీవల విలీనం కావడం చూస్తూనే ఉన్నాం. ఇటీవలె జియో, హాట్‌స్టార్ విలీనం అయి.. జియో హాట్‌స్టార్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మరో రెండు కీలక సంస్థలు విలీనం కానున్నాయి. ప్రస్తుతం టెక్నాలజీ మారిపోయి.. ఓటీటీలు, లైవ్ స్ట్రీమింగ్ పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే డైరెక్ట్ టు హోమ్ వినియోగదారుల సంఖ్య భారీగా తగ్గిపోతోంది. గతంలో డిష్ కనెక్షన్ పెట్టించుకునే వారు ఉండగా.. ఆ తర్వాత అంతా డీటీహెచ్‌ల వైపు మళ్లారు. కానీ ప్రస్తుతం ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, లైవ్ స్ట్రీమింగ్‌లు, లైవ్ టీవీలు అందుబాటులోకి రావడంతో డీటీహెచ్‌ల పరిస్థితి కూడా పూర్తిగా మారిపోతోంది. రోజురోజుకూ డీటీహెచ్‌లకు ఆదరణ కరువవుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోనే అతిపెద్ద డీటీహెచ్ అయిన టాటా ప్లే.. మరో సంస్థతో కలిసి విలీనం అవడానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఎయిర్‌టెల్‌కు చెందిన డిజిటల్ టీవీ, టాటా ప్లేలు విలీనం కోసం చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇదే గనక జరిగితే అతిపెద్ద డీటీహెచ్ టాటా ప్లే, ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ ఒక్కటి కానున్నాయి. ఈ విలీనం కోసం ఇప్పటికే ఇరు సంస్థలు చర్చలు నడుపుతున్నట్లు సమాచారం. ఇక షేర్ల మార్పిడి ద్వారా ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ, టాటా ప్లే విలీనం జరగనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ, టాటా ప్లే విలీనం పూర్తయితే కొత్తగా ఏర్పడే సంస్థలో ఎయిర్‌టెల్ 50 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉంటుందని సమాచారం.

# టాటా క్యాపిటల్ ఐపీవోకు బోర్డు గ్రీన్ సిగ్నల్..

టాటా గ్రూపు నుంచి 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టగా 20 ఏళ్ల తర్వాత ఆ గ్రూప్ నుంచి మరో సంస్థ పబ్లిక్ ఆఫర్‌కు రాబోతోంది. టాటా క్యాపిటల్ ఐపీవోకు ప్రణాళికలకు ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. టాటా గ్రూప్ నుంచి చివరిగా 2023 నవంబర్లో టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చింది. టాటా క్యాపిటల్ ఐపీఎవోకు వస్తుందనే సమాచారంతో.. అందులో వాటా ఉన్న టాటా క్యాపిటల్ షేర్ల ధర పెరిగింది. టాటా గ్రూప్ నుంచి మరో కంపెనీ స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టనుంది. టాటా క్యాపిటల్ ఐపీవో ప్రణాళికలకు ఆ సంస్థ బోర్డు మంగళవారం ఆమోదం తెలిపింది. టాటా గ్రూప్ నుంచి దాదాపు రెండు దశాబ్దాల క్రితం టీసీఎస్ ఐపీవోకు రాగా.. చివరిగా 2023 నవంబర్లో టాటా టెక్నాలజీస్ ఐపీవోకు వచ్చింది. ఐపీవో ప్రణాళికలో భాగంగా ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీ అయిన టాటా క్యాపిటల్ 23 కోట్ల కొత్త షేర్లను జారీ చేయనుంది. టాటా క్యాపిటల్ పబ్లిక్ ఆఫర్‌కు ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలపడంతో.. టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేర్ ధర 8 శాతం పెరిగింది. మంగళవారం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేరు ధర రూ.6,220.75కు చేరుకుంది. బ్యాంకింగ్ యేతర ఆర్థిక సేవలు అందించే టాటా క్యాపిటల్.. గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌కు అనుబంధ సంస్థగా పనిచేస్తోంది. ప్రస్తుతం టాటా క్యాపిటల్‌లో టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు 2% కంటే ఎక్కువ వాటా ఉండగా.. టాటా సన్స్‌కు 93% వాటా కలిగి ఉంది. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా టాటా క్యాపిటల్‌లో టాటా సన్స్ వాటా తగ్గనుంది. అయితే ఇది ఎంత మేర తగ్గనుందనేది తర్వాత తేలనుంది. రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే టాటా క్యాపిటల్‌ను అప్పర్ లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా వర్గీకరించింది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా సెప్టెంబర్ 2025 నాటికి ఈ సంస్థ పబ్లిక్‌గా మారాల్సి ఉంటుంది. టాటా ఇన్వెస్ట్‌మెంట్ స్టాక్ గత ఐదేళ్లలో 588.12 శాతం పెరగడం గమనార్హం. స్వల్ప కాలానికి చూస్తే.. ఈ స్టాక్ ఒక ఏడాదిలో 12 శాతం తగ్గగా..6 నెలల్లో 2 శాతం పెరిగింది.

**టాటా క్యాపిటల్ ఐపీవో వివరాలు:**
టాటా క్యాపిటల్ ఐపీవోలో భాగంగా.. 10 రూపాయల ముఖ విలువ కలిగిన 23 కోట్ల విలువైన కొత్త షేర్ల జారీ చేస్తారు. మిగిలిన షేర్లలో కొన్ని ప్రస్తుత, అర్హత ఉన్న షేర్‌హోల్డర్ల ద్వారా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తారు.

## విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేయాలి

### -గోదావరిఖని ఏసిపీ మడత రమేష్

**మంథని టౌన్ ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థిదశలోనే భవిష్యత్తుకు బాటలు వేయాలని గోదావరిఖని ఏ సీ పీ మడత రమేష్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భం గా ఏ సీ పీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎన్నో కష్ట , నష్టాలకు ఓర్చి తమ పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదగాలనె కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని సెల్ ఫోన్లను మంచికి బదులుచెడుకే ఎక్కువఉపయో గిస్తున్నారన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగల న్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యాయనం చేయాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతాయన్నారు. కావున సమయాన్ని సద్విని యోగం చేసుకొని రాబోయే పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం, అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి వి, నరేందర్ రెడ్డి ని గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.మంగ ళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆయ న మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎ న్నికల్లో బిజెపిని ఓడించడం కోసం,కాంగ్రెస్ అభ్యర్థి వి, నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్య త ఓటు వే సి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం లో వివిధ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్నవిధా నాలు పట్టభద్రులకు,నిరుద్యోగులకు,ఉద్యోగుల కు,మేధావులకు నష్టం చేసే విధంగా ఉన్నాయని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేసేసి దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం చేస్తున్నాయని అన్నారు.బిజెపి పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిం చాలని సిఐటియు నిర్ణయించిందని పట్టభద్రులు అందరూ కాంగ్రెస్ అభ్యర్థి వి, నరేందర్ రెడ్డి కి మొ దటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, నాయకులు మాతంగి రాజమల్లు,రాజయ్య, రమేష్, సురేష్, ప్రభాకర్, వినయ్, శీను, రాజయ్య, అజయ్ తది తరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**మంథని ఫిబ్రవరి 25( నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ , ఎమ్మెల్సీ పట్టా భద్రుల ఎన్నికల్లో భాగంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి ఈ నెల 27 వ తేదీన జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,మంథని మండల యూత్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, కమాన్పూర్ మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజకుమార్,రామగిరి మండల యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,ముత్తారం మండల యూత్ అధ్యక్షులు వినీత్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి జన్మ దిన వేడుకలు సుల్తానాబాద్ మండలం చిన్నకల్వ ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనం గా నిర్వహించారు. పటాకులు పేల్చి,కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులంతా దాసరి మనోహర్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం భూమయ్య, గుర్రం శ్రీనివాస్, బొంగోని కుమార్, గౌ రవెల్లి కృష్ణారావు, గుర్రం సత్తయ్య, బండి తిరుప తి, మేరుగు అంజయ్య,కల్వల నారాయణ, బొంగో ని కిష్టయ్య, కల్వల రాజేషం, కల్వల మల్లయ్య, బీ ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు గుర్రం సాయి వంశీ, ఎనగందుల అనిల్, కల్వల శ్రావణ్, రాపెల్లి విక్రమ్, మేరుగు భూమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ఇంటి పన్ను వసూలు లో ఎట్టి పరిస్థితిలో నిర్ల క్ష్యం వహించకుండా వంద శాతం వసూలు చేయా లని జిల్లా అడిషనల్ కలెక్టర్ సుల్తానాబాద్ మున్సి పల్ స్పెషల్ ఆఫీసర్ అరుణ శ్రీ అన్నారు. మంగళ వారం మున్సిపల్ కమిషనర్ల తో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ప రిధిలో ఇంటి పన్నుల బకాయిలు పేరుకు పోయా యని తద్వారా మౌలిక వసతుల కల్పనలు అభి వృద్ధి పనులు కొంటుపడతాయనిప్రజలు సహక రించి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచిం చారు.మున్సిపల్ సిబ్బంది తమ పరిధిలో టాప్ టెన్ లో ఉన్న 26,57, 889 ఉన్న బకాయిలను వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదే శించారు. ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధి కి తోడుపాటును అందించాలన్నారు. ఈ సమావే శంలో కమిషనర్ మహ్మద్ నియాజ్ తోపాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదును పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ సభ్యత్వం స్వీకరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వల్లాల జగన్ హాజరై సభ్యత్వాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు మార్చి 25 తేదీలోపు సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి,జిల్లా కార్యదర్శి సుంక మహేష్,రవి,సాగర్,సాబీర్ పాషా,శోభన్,ప్రభాకర్ స్వామి లతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# దేవుడి పేరు చెప్పి మేము ఓట్లు అడుగం

- బడ్జెట్లో తెలంగాణకు ఒరిగింది. ఏమిటి
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి




**ధర్మారం ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని,దేవుడిని పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని,చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగుతుందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని,నీళ్లు,నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని,ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందని,పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు

**కార్యకర్తలకు దిశా నిర్దేశం...**

గత ప్రభుత్వంలో మనం ఎన్నో అవమానాలను ఎన్నో ఒడిదుడుకులను ఎన్నో కష్టాలను ఎదుర్కొని మనం ఈరోజు అధికారంలోకి వచ్చాము దీన్ని ఆసరాగా చేసుకుని మనలో మనకు తగాదాలు సృష్టిస్తూ వర్గాలుగా విభజించి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని ఈ టీఆర్ఎస్ నాయకుల ఉచ్చులో పడి నాకు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని కార్యకర్తలకు సూచించాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ అ రీ గే లింగయ్య మండల పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి సో గాల తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి పతిపాక మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మంథని ఫిబ్రవరి 25( నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలలో కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని మా పార్టీ సిపిఎం మద్దతు ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ తెలిపారు.మంథనిలోనీ ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సమావేశంలో పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాల భర్తీ లో ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని లాభాల బాటలో ఉన్న ఎల్ఐసిని వంద శాతం ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవవిలంబిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యావంతుడు విద్యారంగా సమస్యలు నిరుద్యోగ సమస్యలు ఈ ప్రాంత సమస్యలు శాసనమండలిలో లేవనెత్తి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గొర్రెంకల సురేష్ బావు రవి మంథని లింగయ్య ఎరుగుగురాళ ప్రసాద్ అక్కపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు



## బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయరా

- శ్రీపాద ట్రస్టు ద్వారా ఒక్కరికైనా సాయం చేశారా
- చిన్నసారు పుట్టిన రోజున బీద బిడ్డ గుర్తుకు రాలేదా
- కులాలను వాడుకోవడం తప్పా పైసా సాయం చేయరు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఫిబ్రవరి 25( నినాదం న్యూస్):** తన ఉన్నత విద్యకు ఆర్థిక స్థోమత అడ్డుగా ఉందని, మెడికల్ సీటు వచ్చినా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఓ బీదబిడ్డకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు రావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంథని పట్టణంలోని రాజగృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న అనే బీద బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందని, అయితే ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని, తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని సాయం చేయాలని నెల రోజుల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయని ఆయన తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారని, ఈ వేడుకలు నిర్వహించిన వారిలో ఎక్కువగా బీసీ, ఎస్సీ బిడ్డలే ఉన్నారన్నారు. అయితే వేడుకలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీద బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. శ్రీపాద ట్రస్టు చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా ఆ బీద బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నానని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు.స్వాతంత్రం వచ్చిన 78ఏండ్ల చరిత్రలో ఏనాడైనా శ్రీపాద ట్రస్టుద్వారా ఒక్క పేదవాడికి సాయం చేశారా అని ప్రశ్నించారు. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సింహబాగంలో కాటారం మండలం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలోని ఏ ఒక్కరికైనా సాయం చేశారో చెప్పాలన్నారు. కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇవ్వడంలో కాటారమే కీలక పాత్ర పోషించిందన్నారు. అలాంటి కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ బీద బిడ్డ తనకు సాయం చేయాలని కోరితే సాయం చేయకపోవడం విడ్డూరమన్నారు. తాను పదేళ్ల కాలంలో మెడికల్ సీట్లు వచ్చిన కనీసం ఐదుగురికి ఫీజు కట్టానని, మరికొంత మంది బీద బిడ్డలకు అమెరికా వెళ్లేందుకు సాయం చేశానన్నారు.కానీ తనపై అబద్దాలు, అబండాలు వేసి సమాజానికి దూరం చేశారని, కనీసం సాయం చేయలేని స్థితికి తీసుకువచ్చారని అన్నారు. బీదబిడ్డ జ్యోత్స్న మెడికల్ సీటు కోసం తాను సాయం చేయలేని పరిస్థితిలో ఉన్నానని ఆ కుటుంబం తనను క్షమించాలన్నారు. ఓట్లు వస్తెనే నోట్ల కట్టలతో వచ్చే నాయకులు కలెక్షన్ కోసం కార్యాలయాలు సైతం ఏర్పాటుచేశారని ఆయన ఆరోపించారు. మన ఆకలి, కష్టాలుతెలియని వాళ్లు నోట్లతోనే అధికారం వస్తుందనే ఆలోచనలో ఉన్నారని, కులాలను వాడుకుంటారే తప్ప పైసా సాయం చేయరన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ జూనియర్ కళాశాల లక్ష్యం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ జూని యర్ కళాశాల లక్ష్యం అని కళాశాల ప్రిన్సిపల్ రా మచంద్రారెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం(స్పోర్ట్స్ డే) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ము ఖ్యఅతిథిగా కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్ పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని వారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అం దించడమే ప్రభు త్వ లక్ష్యమని అన్నారు. ఈ కళా శాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉ న్నారని మీరందరూ కూడా క్రమశిక్షణతో పట్టుద ల ఆసక్తితో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యా పక బృందం సహకారంతో, మంచి ఉత్తీర్ణతతో పాటు, వివిధ ఆటల యందు జిల్లా, రాష్ట్ర, జాతీ య స్థాయి పోటీలలో మెడల్ సాధించినటువంటి క్రీడాకారులను సన్మానించారు.క్రీడా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకుబహుమతులుఅందించారు.విద్యార్థులందరూ ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.




## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

**పెద్దపల్లి, ఫిబ్రవరి25(నినాదం న్యూస్):** కుటుంబం,దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు.మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు.మహిళల చేతిలో సంపద ఉంటేనే పొదుపు అధికంగా ఉంటుందని,ఆర్థిక ప్రగతికి పొదుపు చాలాకీలకమని,ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.



## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**మంథని టౌన్ ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటలు తీసుకొచ్చి స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు వివిధ సంస్కృతులకు సంబంధించిన రుచులు తెలుసు కోవడంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలయాజమాన్యంతో పాటు ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని ,విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### సెక్టర్ ఇన్చార్జి తాహసిల్దార్ రామచంద్రా రావు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ఈనెల 27న జరిగే కరీంనగర్, నిజామాబాద్, మె దక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నిక లకు సర్వం సిద్ధం చేశామని సెక్టార్ ఇన్చార్జి సుల్తా నాబాద్ తాహసిల్దార్ రామచంద్రారావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను ఎంపీడీవో దివ్య దర్శన్ రా వు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం ఎమ్మెల్సీ ఓటర్లకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 పో లింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, మెరుగైన వస తులు కల్పించామని అన్నారు. ఈనెల 27న ఉద యం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంట ల వరకు పోలింగ్ కొనసాగుతుందని అన్నారు. వా రితోపాటు ఆర్ ఐ వినోద్, జూనియర్ అసిస్టెంట్ లు అరుణ్,సుకుమార్,వీఆర్ఏలు రాజమల్లయ్య, రవి తో పాటు మున్సిపల్ సిబ్బంది రాజు ఉన్నా రు.

## పత్తిపాక పాఠశాలను సందర్శించిన ఎం.పి.డి.ఓ



**ధర్మారం ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మండలం లోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ. ప్రవీణ్ కుమార్ సందర్శించారు. పాఠశాలకు నూతనంగా మంజూరైనా అదనపు తరగతి గదికి పంచాయితీ రాజ్ డి.యి రాజమౌళి, ఏ.యి రాజశేఖర్ లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు .పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను, సానిటేషన్ ను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ లు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందిస్తుందని కావున ప్రతీ ఒక్కరూ తమ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, గ్రామ పంచాయితీ సెక్రెటరీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాది ఇండియా టీం.. కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం

- **27న జరిగే మ్యాచ్ లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం**
- **14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?**
- **సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) :** మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్‌ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్దమా అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంజయ్ ఏమన్నారంటే. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలేదని నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్దం.నన్ను పార్టీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది..కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామని సవాల్ విసిరారు.ఈ విలేకరుల సమావేశం లో సీనియర్ నాయకులు చింతల రాంచేంద్ర రెడ్డి, ఏంఎల్ఏ పాయల్ శంకర్, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ డిశంకర్, సంగప్ప పాల్గొన్నారు.

# శభాష్ హుజురాబాద్ పోలీస్

- **24 గంటల్లో చోరీ కేసు ను చేదించిన పోలీసులు..**
- **తండ్రి ఆస్తికోసం పథకం ప్రకారం దొంగతనం**
- **70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం**
- **అయిదుగురిపై కేసు నమోదు**
- **పోలీసులను అభినందించిన సీపీ అభిషేక్ మహంతి**



**జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ లోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధ రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే. ఈ భారీ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హోటల్లో పనిచేసే అమీర్ సాయం కోరాడు. అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కు తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హోటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హోటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకున్నారు. రాఘవరెడ్డి, వినోదలపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు లక్ష 50 వేల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ రంగంలోకి దిగి పలుకోనాల్లో విచారణ జరిపారు. కరీంనగర్ నుంచి డాగ్ స్వాడ్ తో పాటు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. అనంతరం మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

- **స్థానిక ఎన్నికల్లలో బీజేపీ జెండా ఎగరవేస్తాం**
- **పట్టభద్రుల సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**



**జమ్మికుంట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ లో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితులు లేరని అందరు చూపు బిజెపి వైపు ఉందని ఆయన అన్నారు. పట్టబదుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశానికి పీటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల రాజేందర్ ను స్థానిక బిజెపి నాయకులు భారి స్వాగతం పలికి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో హెల్త్ కార్డులు, డీ ఏ లు లేవని, కమిషన్ ఇస్తే తప్పా రిటైరైన ఉద్యోగికి తన డబ్బులు పొందే పరిస్థితి లేదన్నారు.టీచర్ ఎమ్మెల్సీ పలానా అభ్యర్థి అని చెప్పే దమ్ము కాంగ్రెస్ కి లేదని పేర్కొన్నారు.ప్రైవేటు కళాశాలల యాజమాన్యం అప్పుల పాలయ్యాయి. 317 జీఓ పై , హెల్త్ కార్డ్ హైడ్రా వంటి వాటిపై కొట్లాడి పరిస్థితి బీజేపీ కే ఉందని వివరించారు. ప్రభుత్వం మెడలు వంచే పార్టీ బీజేపీ అని,నిరుద్యోగ సమస్య అలానే ఉందన్నారు.కాంగ్రెస్ 15 నెలలు అయినా ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేక పోతుందని ధ్వజమెత్తారు.హామీలు అమలు చేయలేవని ఆనాడే రేవంత్ రెడ్డికి చెప్పడం జరిగిందని ,యువత అనేక రకాల చెడు వ్యసనాలకు అలవాటు పడుతుందన్నారని తెలిపారు. తెలంగాణ ఎదగాలంటే బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ద్రోహం చేసే ,మోసం చేసే ప్రభుత్వం అని ప్రజలకు అర్థమైందని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో వార్డు మెంబర్ నుండి మున్సిపల్ చైర్మన్ వరకు సర్పంచ్ నుండి ఎంపీపీ వరకు జడ్పిటిసిలను సైతం బిజెపి కైవసం చేసుకుంటుందని అందుకు ఇప్పటినుండే పక్కా ప్రణాళికతో ముందుకు పోవడం జరుగుతుందని బిజెపి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండి గెలిపించే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. దేశముతో బిజెపి వైపే చూస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటినుండి ప్రజల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆయన ఈ సభ ముఖంగా తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నియోజకవర్గం రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ స్వామి రెడ్డి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తుర్పాటి రాజు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ హుజురాబాద్ బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో కేడీఆర్‌కు మెడల్స్




**హైదరాబాద్, ఫిబ్రవరి25 (నినాదం) :** హైదరాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో, చీఫ్ ఆర్గనైజర్ సీనియర్ మాస్టర్ విటల్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కప్ – 2025 లో కెడిఆర్ బ్లిట్జ్ టైక్వాండ అకాడమీ పలు మెడల్స్ సాధించింది. సీనియర్ మాస్టర్ హేమంత్, ఇందిరా హై స్కూల్ స్టూడెంట్స్ పూంసే , స్పర్రింగ్ విభాగంలో రెండు గోల్డు, రెండు సిల్వర్ రెండు కాంస్య పతకాలు సాధించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కెడిఆర్ బ్లిట్స్ టైక్వాండ అకాడమీ ఫౌండర్ సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్ మాస్టర్, సురేష్ మాస్టర్, వేణు మాస్టర్, ఉదయ్ మాస్టర్, పాల్గొన్నారు.

## నేను లింగ వివక్షను ఎదుర్కొన్నా : జ్యోతిక



ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవా ళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.

## తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సిగ్గుచేటు : ప్రీతిజింటా



పార్టీపై బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింటా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యేందుకు నటి తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించిందని కేరళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై నటి తాజాగా స్పందించింది. ఈ మేరకు హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడింది. తన సోషల్ మీడియా ఖాతాలను తానే సొంతంగా నిర్వహించుకుంటున్నానని స్పష్టం చేసింది. ఎవరికీ ఇవ్వలేదని తెలిపింది. తన రుణాన్ని ఎవరూ మాఫీ చేయలేదని పేర్కొంది. పదేండ్ల కిందటే బ్యాంకు నుంచి తాను రుణం తీసుకొని తీర్చేశానని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి తాను షాక్ అయ్యానని చెప్పింది. తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. కాగా, సోమవారం కేరళ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. నటి ప్రీతి జింటా తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించినందుకు న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యిందని ఆ పోస్ట్‌లో ఆరోపించింది. గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఈ పోస్ట్‌కు ప్రీతి జింటా ఫొటోను చూడా జత చేసింది. దీనిపై నటి తాజాగా స్పందించింది.




## మీడియాను షేక్ చేసిన నాని

### హిట్ దిథర్డ్ కేస్ టీజర్‌తో మెప్పించిన నాని

నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించడే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. విడుదలైన 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులు సొంతం చేసుకుంటోంది. ఈ మధ్యనే విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' బీట్ చేసింది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్‌డమ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది. ఎన్టీఆర్ చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ ప్రస్తుతం ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. నాని హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది.

## ఆమని ప్రధాన పాత్రలో "బ్రహ్మాండ"



చందు మొండేటి మాట్లాడుతూ నా సినిమా ఎంతటి ఘనవిజయం సాధించిందో ఈ సినిమా కూడా అంతటి విజయాన్ని అందుకుంటుంది ..అన్ని టీజర్ డిజైన్స్, చూశాను. చాలా ఇంట్రెస్టింగ్ ఉన్నాయి సినిమా యూనిట్ అందరికి ..అల్ ది బెస్ట్ చెప్పారు.. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ మా బ్రహ్మాండచిత్రాన్ని చందు మొండేటి టీజర్ ఆవిష్కరించిన చందు మొండేటికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను. చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ మా సినిమా టీజర్ ఆవిష్కరించిన చందు మొండేటికి థాంక్స్ చెప్తూ ఇది మొదటి విజయంగా భావిస్తున్నానని చెప్పారు. మొట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ చిత్రకథ మరియు స్క్రీన్ ప్లే ప్రేక్షకులను తప్పకుండా రంజింప చేస్తుంది. యాక్షన్స్ అన్ని డివోషనల్ థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి. సినిమాటోగ్రాఫర్ కాసుల కార్తీక్ మాట్లాడుతూ తండెల్ డైరెక్టర్ చందు మొండేటి చేతుల మీదుగా టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా ఉంది. సినిమా హీరో బన్నీ రాజు మాట్లాడుతూ నేను హీరోగా చేసిన సినిమా టీజర్ ని చందు మొండేటి గారు రిలీజ్ చేయడం చాలా ఆనందం వేసింది ఈ బ్రహ్మాండ సినిమా కూడా తండెల్‌లా విజయం సాధించాలని ఆయన చేతుల మీదుగా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రేక్షక దేవుళ్ళు ఈ సినిమా ని హిట్ చేస్తారు అని కోరుకుంటున్నాను.

**నటీనటులు :**
ఆమని, జయరామ్, కొమరం బన్నీ రాజ్, కనిక వాద్య, జోగిని శ్యామల, విజయ రంగరాజు, ఆనంద్ భారతి, దిల్ రమేష్, అమిత్, ఛత్రపతి శేఖర్, ప్రసన్నకుమార్, అనంత్ కిషోర్ దాస్, ఐడ్ల మధుసూదన్ రెడ్డి, మీసం సురేష్, దేవి శ్రీ.
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : కాసుల కార్తీక్
ఎడిటింగ్ : ఎమ్మార్ వర్మ
సంగీతం : వరికుప్పల యాదగిరి
మాటలు : రమేష్ రాయ్ జి ఎస్ నారాయణ .
డిజైనర్ : సురేష్ బుజ్జి
మేనేజర్ : శ్రీరామ్
కొరియోగ్రఫీ :కళాధర్, రాజు కోనేటి కిరణ్.
పీ ఆర్వో : శ్రీపాల్ చోల్లేటి
నిర్మాత : దాసరి సురేష్
సహ నిర్మాత శ్రీమతి దాసరి మమత
కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం :రాంబాబు

## సుప్రీంకోర్టులో దిల్‌రాజ్‌కు రిలీఫ్



మిస్టర్ పర్‌ఫెక్ట్' కాపీరైట్ కేసు సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దర్శకుడు దశరథ్, నిర్మాత దిల్‌రాజు తన నవల 'నా మనసు కోరింది నిన్నే' సినిమాను రూపొందించారని ముమ్మిడి శ్యామల రాణి ఫిర్యాదు చేశారు. సినిమా 2011లో విడుదల కాగా, 2017లో ఫిర్యాదు నమోదు అయింది. శ్యామలారాణి ఫిర్యాదుపై ట్రయల్ కోర్ట్‌లో విచారణ జరిగింది. 2019లో దిల్ రాజు, దశరథ్‌లపై చర్యలు తీసుకోవాలని ట్రయల్ కోర్ట్ ఆదేశించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను కొట్టి వేయాలంటూ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్‌లు సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించారు. వీరి తరపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి సుప్రీం కోర్ట్‌లో వాదించారు. సుప్రీం కోర్ట్‌లో దిల్ రాజు, దశరథ్‌కి ఊరట లభించింది. కాపీ రైట్ కేసులో తాత్కాలిక స్టే విధించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సీరియస్ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ సమస్యను త్వరగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడం కోసం ప్రయత్నించాలని, లేదంటే ముందు ముందు మీ పిటీషన్‌దారులు ఇబ్బందుల్లో పడతారని నిరంజన్ రెడ్డితో అన్నారట. కాపీరైట్ చట్టం కింద నమోదు అయిన కేసు కాల పరిమితి ముగిసిన కారణంగా కేసు కొట్టి వేయాలని నిరంజన్ రెడ్డి సుప్రీం ధర్మాసనం ముందు వాదించారని తెలుస్తోంది. సుప్రీం కోర్ట్ ధర్మాసనం మాత్రం ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారంకు ప్రయత్నాలు చేయాలని సూచించింది. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమేనా అనేది చూడాలి. ప్రభాస్ హీరోగా కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్‌గా నటించిన 'మిస్టర్ పర్‌ఫెక్ట్' సినిమాను దశరథ్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించారు. 2011, ఏప్రిల్ 20న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. సాధారణంగా సినిమా విడుదలైన వెంటనే కాపీరైట్ వివాదం మొదలవుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ విడుదలైన దాదాపు ఏడేళ్లకు శ్యామలారాణి మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్మాత, దర్శకుడిపై ఫిర్యాదు చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలకు కాపీరైట్ వివాదం చుట్టుముట్టిన విషయం తెల్సిందే. అయితే కొన్నాళ్ల తర్వాత చర్చల ద్వారా పరిష్కారం లేదంటే, మరో విధంగా పరిష్కారం చేయడంతో వివాదం సద్దుమణుగుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమా విడుదల అయ్యి దాదాపుగా 15 ఏళ్లు అవుతున్నా వివాదం కంటిన్యూ అవుతుంది. ప్రస్తుతానికి తాత్కాలిక స్టే లభించినా ముందు ముందు ఎలాంటి పరిస్థితులను నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్ ఎదుర్కోవాల్సి వస్తుందో అనేది చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741